RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,
సంపుటి: 16 సంచిక : 35 మంగళవారం 12.5. 2026 ఎడిటర్ : జేరిపోతుల సంపత్ పేజీలు :8 వెల: 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

## ఖజానా ఖాళీ ఆరోపణల వేళ..
## స్టాలిన్ ఇంటికి సీఎం విజయ్

తమిళనాడు కొత్త సీఎం విజయ్ – మాజీ సీఎం ఎంకే స్టాలిన్ (ఎఱయిఖఎ–ఘ్ఖశ్రీఱఅ)తో భేటీ అయ్యారు. టీవీకే చీఫ్ సోమవారం డీఎంకే అధినేత నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. స్టాలిన్ నివాసంలో జరిగిన ఈ భేటీలో మాజీ ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కూడా పాల్గొన్నారు.ఈ నేతలు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్ర ఖజానాను గత డీఎంకే ప్రభుత్వం ఖాళీ చేసిందని ఇప్పటికే విజయ్ (ఎఱయిఖఎ) ఆరోపించారు. దీనికి స్టాలిన్ కూడా బదులిచ్చారు. అప్పులు పరిమితికి లోబడే ఉన్నాయన్నారు. కొవిడ్ లాంటి విపత్తును ఎదుర్కొని, నిధులు ఇవ్వడంలో అడ్డంకులు సృష్టించిన భాజపాను తట్టుకుని దీటుగా నిలబడ్డామని తెలిపారు. ఈ నేపథ్యంలో వీరిద్దరు సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## నా అజెండాలను పారిశ్రామికవేత్తలు ప్రోత్సహిస్తారన్న నమ్మకముంది: చంద్రబాబు

ఢిల్లీ (తెలంగాణ వాణి)

భారత పరిశ్రమల ప్రోత్సాహానికి సీఐఐ సరైన వేదిక అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దిల్లీ పర్యటనలో భాగంగా.. సీఐఐ వార్షిక సదస్సులో ఆయన పాల్గొని మాటాడారు. భారత ఆర్థిక వ్యవస్థ, పారిశ్రామిక పురోగతిలో సీఐఐ కీలక పాత్ర పోషించిందని చెప్పారు. ప్రభుత్వాలు ఎకో సిస్టమ్‌ను మాత్రమే సృష్టిస్తాయని, ఇన్నోవేటర్లు, పారిశ్రామికవేత్తలు దీర్ఘకాల ఆర్థిక పరిపుష్టికి దోహదం చేస్తారని తెలిపారు. తనకు జాతీయ, రాష్ట్ర అజెండాల ఎన్నాయని, వాటిని పారిశ్రామికవేత్తలు ప్రోత్సహిస్తారన్న నమ్మకం ఉందన్నారు.'1990 సంస్కరణల మాదిరిగా భారత్ మరో మైలురాయి ముంగిట ఉంది. ప్రస్తుతం ఏఐ, క్వాంటం



కంప్యూటింగ్, సెమీ కండక్టర్లు, క్లీన్ ఎనర్జీ యుగం నడుస్తోంది. ప్రతిభ, సాంకేతికత, ఆవిష్కరణలు తదుపరి గ్లోబల్ ఎకనమిక్ ఆర్డర్‌ను నిర్ధరిస్తాయి. ఆర్థిక సంస్కరణల వల్ల మనందరికీ సృజనాత్మకతతో వైవిధ్యంగా ఆలోచించే అవకాశం వచ్చింది. ఆర్థిక సంస్కరణలకు ముందు, తర్వాత ఎందరో ప్రధానులను చూశా. సరైన సమయంలో సరైన నాయకుడు మోదీ నేతృత్వం ఉండటం మన అదృష్టం. దేశంలో స్థిర ప్రభుత్వం కొనసాగుతోంది. సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనేందుకు కొన్ని అంశాలతో ప్రధాని మోదీ జాతీయ మిషన్‌ను ప్రకటించారు. ప్రధాని మిషన్‌ను అందరూ ముందుకు తీసుకెళ్లాలి. ఇది ప్రధాని టాస్క్ మాత్రమే కాదు, మనందరిది. సంక్షోభం నుంచి వచ్చిన సవాళ్లను అవకాశాలుగా మలుచుకోవాలి. భారత్ అన్‌స్టాపబుల్‌గా సాగుతోంది.

## విదేశీ మారకద్రవ్యం సంపాదించాలి
### పరిశ్రమ వర్గాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

ఢిల్లీ (తెలంగాణ వాణి)

విదేశీమారక ద్రవ్యాన్ని హరించే ఖర్చులను తగ్గించుకోవాలని ప్రజలు, పరిశ్రమ వర్గాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ కోరారు. అంతర్జాతీయంగా తీవ్ర అస్థిర పరిస్థితులను నెలకొన్న సమయంలో దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఒక స్పష్టమైన సందేశం ఇచ్చారన్నారు. సోమవారం సీఐఐ వార్షిక వాణిజ్య సదస్సులో మంత్రి మాట్లాడారు."పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. శాంతి ఒప్పందం ఎప్పుడు కుదురుతుందో తెలియదు. ఈ నేపథ్యంలో ప్రజలు విదేశీ మారకద్రవ్యాన్ని హరించే ప్రతి ఖర్చునూ తగ్గించుకోవడం ముఖ్యం. విదేశీ మారక ద్రవ్యాన్ని పరిరక్షించుకోవడానికి మన ప్రయత్నం చేద్దాం. దానిని కాపాడుకోవడానికి మాత్రమే పరిమితం కావొద్దు. ఎక్కువ సంపాదించాలి. ఈ రెండు పనులు సమాంతరంగా జరగాలి" అని వైష్ణవ్ పేర్కొన్నారు. అలాగే, మరో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కూడా ఇదే విధంగా స్పందించారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మోదీ ఆ పిలుపు ఇచ్చారన్నారు. ప్రయాణాల్లో భాగంగా ప్రజారవాణాను వినియోగించాలని, ఒక్కొక్కరు ఒక్కో వాహనంలో ప్రయాణించడాన్ని నివారించాలని సూచించారు.

పశ్చిమాసియా ఉద్రికత్తల వేళ.. నిత్యావసరాలు, ఇంధన సరఫరాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావొద్దని, సరఫరా గొలుసు అంతరాయాలను నివారించేందుకు పటిష్ఠమైన



చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కోవడంలో, ప్రపంచ ఇంధన భద్రతను బలోపేతం చేయడంలో ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు ఎంతో ఉపకరిస్తుందన్నారు. పశ్చిమాసియాలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించేందుకు ఏర్పాటు చేసిన గ్రూప్ సమావేశంలో భాగంగా మంత్రి ఈ విధంగా స్పందించారు.

పెట్రోల్, డీజిల్, గ్యాస్ వాడకాన్ని తగ్గించాలని, ఏడాది పాటు బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండాలంటూ మోదీ (వీశీఱఅ) పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. బంగారం దిగుమతులు తగ్గితే.. విదేశీ మారక ద్రవ్యం పెరుగుతుందని, విదేశీ పర్యటనలు, డెస్టినేషన్ మ్యారేజ్‌లు తగ్గించుకోవాలని దేశ ప్రజలను మోదీ కోరారు. నిత్యావసరాల్లో స్వదేశీ వస్తువులే ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని, వాటినే వినియోగిస్తామని అందరూ ప్రతిజ్ఞ చేయాలని అడిగారు. ఈ కొవిడ్ తరహా చర్యల ప్రస్తావనపై ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఈ క్రమంలోనే కేంద్రమంత్రులు స్పందిస్తున్నారు.

## బండి భగీరథ్‌పై కేసు.. వెంటనే విచారణ చేపట్టాలి
### సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ (తెలంగాణ వాణి)

హైదరాబాద్: కేంద్రమంత్రి బండి సంజయ్ తనయుడు భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో వెంటనే విచారణ చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈనెల 8నే ఫిర్యాదు వస్తే ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆయన ప్రశ్నించారు. అప్పటికి మోదీ పర్యటన ఏర్పాట్లలో సిబ్బంది బిజీగా ఉన్నారని డీజీపీ తెలిపారు. కేసు వివరాలను ఈ సందర్భంగా సీఎంకు ఆయన వివరించారు. సమగ్ర విచారణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని రేవంత్ ఆదేశించారు. సీఎం ఆదేశాలతో డీజీపీ సీవీ ఆనంద్ చర్యలకు ఉపక్రమించారు. బండి భగీరథ్ కేసు దర్యాప్తు పర్యవేక్షణ బాధ్యతలను కూకట్‌పల్లి డీసీపీ రుతురాజ్‌కు అప్పగించారు.

తన కుమార్తెను భగీరథ్ వేధిస్తున్నారంటూ ఓ బాలిక(17) తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు సెక్షన్ 11 రెడ్‌విత్ 12 ఆఫ్ పోక్సో యాక్ట్, బీఎన్ఎస్ 74, 75



సెక్షన్ల కింద శుక్రవారం రాత్రి కేసు నమోదు చేశారు. మరోవైపు బాలికతోపాటు ఆమె తల్లిదండ్రులు డబ్బుల కోసం తనను బెదిరిస్తున్నారని శుక్రవారమే భగీరథ్ కరీంనగర్ టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముగ్గురిపై కేసు నమోదైంది.

**స్పందించిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్**

బండి భగీరథపై నమోదైన పోక్సో కేసు అంశంపై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ స్పందించింది. సీపీ నుంచి కమిషన్ ఛైర్‌పర్సన్ సీతాదయాకర్‌రెడ్డి పూర్తి వివరాలు తెప్పించుకున్నారు. దీనిపై విచారణకు ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేశారు.

## తెలంగాణ జిల్లాల్లో వర్షాలు

హైదరాబాద్ (తెలంగాణ వాణి)

ఎండలు దంచికొడుతున్నాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో దాదాపు 40 డిగ్రీలపైనే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాబోయే 15 రోజుల్లో తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. పలు ప్రాంతాల్లో 45 నుండి 48 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు భారీ వడగాలులు వీస్తాయని చెబుతోంది. ఉత్తర, తూర్పు తెలంగాణలో మే 16 నుండి 20 తేదీల మధ్య 45 డిగ్రీల నుండి 47డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని మరో 15 రోజుల్లో వేసవి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. మరోవైపు వారం రోజుల నుండి రాష్ట్రంలో అప్పుడప్పుడు వర్షాలు సైతం కురుస్తున్నాయి.



## నెల రోజుల పాటు టీఆర్ఎస్ జెండా పండుగ..
### ప్రతివార్డులో జెండా ఎగరాలి: కవిత

హైదరాబాద్ (తెలంగాణ వాణి)

తెలంగాణ రక్షణ సేన పార్టీని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు ప్లాన్ చేస్తున్నారు ఆ పార్టీ చీఫ్ కవిత. అందులో భాగంగా మే 15 నుంచి నెల రోజుల పాటు జెండా పండుగ నిర్వహించాలని నిర్ణయించారు. మే 15 నుంచి జూన్15వ వరకు నెల రోజులపాటు రాష్ట్ర రాజధాని, జిల్లా కేంద్రాలతో పాటు నియోజకవర్గ, మండల కేంద్రాలు, గ్రామ స్థాయి వరకు పెద్ద ఎత్తున జెండా పండుగ నిర్వహించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. అన్ని వార్డుల్లోనూ టీఆర్ఎస్ జెండాలు ఎగురవేయాలని మే 11న సూచించారు కవిత. టీఆర్ఎస్ ఆవిర్భావ సభలో ప్రకటించిన పార్టీ విధానాలను, పాంచజన్య సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా చెప్పారు. రాష్ట్రం ఆవిర్భవించి 12 ఏళ్లు గడిచిన తర్వాత కూడా తెలంగాణ గడ్డ అనేక విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నదని అన్నారు. తెలంగాణ ఉద్యమ నినాదాలైన నీళ్లు – నిధులు – నియామకాలను సాకారం చేసుకోవడంలోనూ వంచనకు గురయ్యామన్నారు. వలస పాలన నాటి దుష్పరిణామాలను ఇప్పుడు మళ్లీ ఎదుర్కొంటున్నామని అన్నారు. తెలంగాణ తెచ్చుకుంటే బతుకులు మారుతాయని అనుకున్న ప్రతివర్గం అనిశ్చితిలో కొట్టుమిట్టాడుతోందన్నారు.

## గుప్తనిధుల కోసమే 800 ఏళ్ల చరిత్ర ఉన్న ఆలయాన్ని కూల్చారా? : హరీష్ రావు

హైదరాబాద్ (తెలంగాణ వాణి)



వరంగల్ లోని అశోక్ నగర్లో 800 ఏళ్ల చరిత్ర కలిగిన.. శైవక్షేతంగా పిలిచే అతి పురాతన ఆలయాన్ని ప్రభుత్వం కూల్చివేయడంపై బీఆర్ఎస్ నేత హరీష్ రావు ఫైరయ్యారు. ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో ఆలయాన్ని కూల్చివేయడంపై విమర్శలు గుప్పించారు. సోమవారం వరంగల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కూల్చడం తప్ప కట్టడం రాదని ధ్వజమెత్తారు. పేదల ఇళ్లతో పాటు దేవాలయాలను కూడా కూల్చుతున్నారని ఆరోపించారు. ఆ ప్రాంతంలో నిజంగా స్కూల్ నిర్మాణమే చేపడితే.. అర్ధరాత్రి పనులు చేయాల్సిన అవసరం ఏంటని హరీష్ రావు ప్రశ్నించారు. ఆలయాన్ని కూల్చివేసింది గుప్తనిధుల కోసమేనని.. పురాతన ఆలయాలను ఇందుకోసమే తవ్వుతున్నారేమోనన్న అనుమానాలు వస్తున్నాయన్నారు. ఆలయాన్ని కూల్చివేయడంపై పురావస్తుశాఖ ఫిర్యాదు చేసినా ఎలాంటి కేసు నమోదు చేయలేదని, దీని వెనుక ఏదో కుట్ర ఉన్నట్లుగా తెలుస్తోందన్నారు. కూల్చిన ఆలయం గర్భగుడి కింద 24 అడుగుల గొయ్యి తవ్వారని, అక్కడ నిధులేమైనా దొరికితే ఎత్తుకెళ్లి ఉండొచ్చని ఆరోపించారు. అక్కడ గొయ్యి తవ్వినట్లు పురావస్తుశాఖ అధికారులే గుర్తించారన్నారు. రేవంత్ రెడ్డి లంకె బిందెల వేటలోనే ఈ దేవాలయాన్ని కూల్చారన్నారు. సరిగ్గా విగ్రహం ఉన్న చోటే తవ్వకాలు ఎందుకు జరిపారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆలయం కూల్చివేతపై హరీష్ రావు కొన్ని డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. పురావస్తుశాఖ ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా తక్షణమే ఆలయం కూల్చివేతపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, ఆలయాన్ని కూల్చివేసిన వారిని అరెస్ట్ చేయాలని ఈ సందర్భంగా హరీష్ రావు డిమాండ్ చేశారు. యుద్ధ ప్రాతిపదికన ఆ దేవాలయాన్ని పునరుద్ధరించాలని,1958 పురావస్తు శాఖ చట్ట ప్రకారం వందేళ్లకు పైబడిన ఏ ఆలయం అయినా, దానికి సంబంధించినవైనా పురావస్తుశాఖ పరిధిలోకి వస్తుందచారు.



## అది బండి సంజయ్ ఫ్యామిలీ మ్యాటర్..
## పార్టీకి సంబంధం లేదు: బీజేపీ స్టేట్ చీఫ్

హైదరాబాద్ (తెలంగాణ వాణి)

బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన కేసు వ్యవహారంపై బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పందించారు. ఈ వివాదంతో భారతీయ జనతా పార్టీకి ఎటువంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడిన రాంచందర్ రావు, బండి భగీరథ్ వ్యవహారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. చట్టం ముందు అందరూ సమానమేనని, ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. అసలేం జరిగిందనే అంశంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని ఆయన కోరారు. ఈ వివాదాన్ని రాజకీయంగా వాడుకోవడాన్ని రాంచందర్ రావు ఖండించారు. "ఇది కేవలం బండి సంజయ్ వ్యక్తిగత కుటుంబ వ్యవహారం. దీనికి పార్టీతో ముడిపెట్టడం సరికాదు," అని ఆయన అన్నారు.

## సోమనాథ్ ఆలయంలో ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు..

ఢిల్లీ (తెలంగాణ వాణి)

గుజరాత్ సోమనాథ్ ఆలయం పున: ప్రారంభించి 75 సంవత్సరాలు అయింది. ఈ సందర్భంగా సోమనాథ్‌లో అమృత్ మహోత్సం జరిగింది. ఈకార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. జ్యోతిర్లింగ క్షేత్రమైన సోమనాథ్‌లో అమృత్ మహోత్సవం .. చారిత్రక ఘట్టాన్ని చూసేందుకు దేశం నలుమూలల నుండి భక్తులు తరలివచ్చారు. దీంతో ఆల య పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ వేడుకలు భారతీయ సంస్కృతి వారసత్వానికి ప్రతీకగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి మోదీ రావడంతో భద్రత పరంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

ప్రధాని మోదీ ఆలయానికి వెళ్లే ముందు సోమనాథ్ వీధుల్లో భారీ రోడ్ షో ఒకటిన్నర కిలోమీటర్లు నిర్వహించారు. వివిధ రాష్ట్రాల కళాకారులు తమ ప్రదర్శనలతో రోడ్ షోలో సందడి చేశారు. జై సోమనాథ్ నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగిపోయింది. ఈ



ప్రయాణంలో మోదీ అందరికీ అభివాదం చేస్తూ ముందుకు సాగారు.

ప్రధాని మోదీ సోమనాథ దేవాలయంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు చేశారు. దేశంలో 11 పుణ్యక్షేత్రాల నుంచి తీసుకొచ్చిన పవిత్ర జలాలతో స్వామి వారికి అభిషేకం చేశారు. ఆకాశం నుంచి హెలికాప్టర్లతో ఆలయంపై పూల వర్షం కురిపించారు. 1951 లో ప్రారంభమైన ఈ ఆలయ వైభవాన్ని చాటిచెప్పేలా వేడుకలు జరిగాయి.

## రాష్ట్రంలో బీజేపీ ఎదిగే అవకాశమే లేదు.. ప్రధానికి టీపీసీసీ చీఫ్ కౌంటర్

హైదరాబాద్ (తెలంగాణ వాణి)

తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేని ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. ఇవాళ ఆయన నిజామాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రానికి వచ్చి చేయబోయే అభివృద్ధి పనులపై ఏం చేస్తారో చెప్పకుండా ప్రధాని కేవలం రాజకీయాలే మాట్లాడటం సరికాదని అన్నారు. విభజన హామీల గురించి




మాట్లాడాల్సిందని తెలిపారు. రాష్ట్ర పరిస్థితులపై మోడీకి అవగాహన ఉన్నట్లు లేదని కామెంట్ చేశారు. తెలంగాణలో మళ్లీ అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఎదిగే అవకాశం ఏ మాత్రం లేదని తేల్చి చెప్పారు. బెంగాల్ (దీవఅస్త్రుశ్రీ) తరహాలో తెలంగాణలో ఓట్లు తొలగిస్తామంటే కుదరదని అన్నారు. అసలు బీజేపీ ఇచ్చిన 2 కోట్ల ఉద్యోగుల హామీ ఏమైందో ప్రధాని సమాధానం చెప్పాలన్నారు. ఇక ధాన్యం కొనుగోళ్ల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

## వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



**హసన్ పర్తి మే11(తెలంగాణ వాణి ప్రతినిధి)**
హసన్ పర్తి పీఎం శ్రీ పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్ వి గిరిరాజ్ గౌడ్, ఏఏపీ సీ చైర్మన్ రజిత ఆదివారం ఘనంగా ప్రారంభించారు.
ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఈ. సుమాదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మే 11వ తేదీ నుండి మే 25వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరం నిర్వహించబడుతుందని తెలిపారు. విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని విద్యా, నైపుణ్యాభివృద్ధి, డ్రాయింగ్, పెయింటింగ్, వర్క్ ఎడ్యుకేషన్, డాన్స్, మ్యూజిక్, కోడింగ్,ఆటలు, ఫిట్నెస్,ఫన్ గేమ్స్ లాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాసన్‌పర్తి ఎంఈఓ శ్రీనివాస్, ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేశ్, ఏఎంఓ మన్ మోహన్ పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని వినియోగించు కొని తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- **హమాలీల కోరత లేకుండా చర్యలు తీసుకోవాలి**
- **ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**జగిత్యాల మే 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ధర్మపురి నియోజకవర్గంలోని బుగ్గారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా బుగ్గారం, గోపులాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీల కొరత లేకుండా కాంటాలు పూర్తయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, హమాలీల సమస్య ఉంటే అదనంగా డబ్బులు చెల్లించి కొనుగోలు పూర్తి అయ్యేవిధంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు నిత్యం ధాన్యం కొనుగోలు కేంద్రాలు సందర్శించి సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి కొనుగోలు వేగవంతం అయ్యే విధంగా చూడాలని మంత్రి సూచించారు. బుగ్గారం మండల కేంద్రంలో అదనపు ధాన్యం కొనుగోలు సెంటర్ ఏర్పాటు చేయాలని స్థానిక రైతులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా ఎందుకు అనుగుణంగా ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గోపులాపూర్ గ్రామంలో రైతులు యూరియా స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని కోరగా సంబంధిత అధికారులతో మాట్లాడి ఖరీఫ్ సీజన్ కల్లా గోపులాపూర్ రైతులకు యూరియా పాయింట్ అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్, తహసీల్దార్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్**



**జగిత్యాల:మే 11(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 68 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హ్యాండ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

**డిండి మే 11( తెలంగాణ వాణి ప్రతినిధి)**
డిండి మండలంలోని గోనకొల్లు గ్రామంలో హెల్పింగ్ హ్యాండ్ ఆధ్వర్యంలో ఆ గ్రామంలో ఎవరు మరణించిన లింగ వర్ణ కుల మత భేదం లేకుండా 10000/- పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తారు. ఇందులో భాగంగా ఇటీవల మరణించిన నూనె సరితా భర్త మహేష్ చనిపోయిన వారి కుటుంబానికి ఆర్థిక సహాయం 10000/- పదివేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలోబొల్లె శైలేష్ కాంపల్లి లోకయ్య కాంపల్లి వినయ్ కాంపల్లి లాభాన్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# జిల్లా పరిషత్ పాఠశాలలో వేసవి కాల శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**రాజాపేట మే: 11(తెలంగాణ వాణి విలేఖరి)**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గ్రామం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. మొదటగా మండల కేంద్రంలోని పురాతన శివాలయాన్ని సందర్శించిన బీర్ల అయిలయ్య అక్కడ నిర్మించనున్న ఫంక్షన్ హాల్‌కు భూమి పూజ నిర్వహించారు. భక్తులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా అన్ని వసతులతో ఫంక్షన్ హాల్ ను నిర్మించనున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి ద్వారా ఆధ్యాత్మిక వాతావరణం మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. తరువాత పుట్ట హనుమాన్ ఆలయాన్ని సందర్శించి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆలయాల భద్రత, పరిశుభ్రత భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనలో భాగంగానే ఈ పనులు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ల్యాబ్ భవనం,అదనపు గదిని ప్రారంభించారు. విజ్ఞాన ఆధారిత విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో





ఆధునిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే

పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని నిర్మించిన అదనపు పాఠశాల భవనాన్ని ప్రారంభించి విద్యార్థులకు అంకితం చేశారు. సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాభ్యాసం పై ఆరా తీశారు. తరువాత 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఉచిత సమ్మర్ క్యాంపుపంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేసవి కాలంలో ఎండ తీవ్రత నుంచి రక్షణ కల్పించేందుకు విద్యార్థులు యువత మరియు ప్రజలకు ఈ సమ్మర్ క్యాంపు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజల సంక్షేమం ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ బీర్ల అయిలయ్య రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి విద్యా రంగ అభివృద్ధి ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ భాస్కర రావు డీఈవో సత్యనారాయణ ఎంఈఓ చందా రమేష్ ఎంపీడీవో కూ తల నాగలక్ష్మి తహసీల్దార్ పల్లపు ప్రదీప్ లు ప్రజాప్రతినిధులు మండల అధికారులు ఉపాధ్యాయులు ఆలయ కమిటీ సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్గొండ మే 11( తెలంగాణ వాణి ప్రతినిధి )**
నీటిని పొదుపుగా వాడుకోవాలని, ప్రతి వర్షపు నీటి చుక్కను సంరక్షించుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. జల్ సంచయ్ జన బాగిదారి" కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ చర్యలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రచార రథాన్ని సోమవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జండా ఊపి ప్రారంభించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జల సంరక్షణపై ప్రజలు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలలో ఈ విషయమై అవగాహన కల్పించేందుకు గాను ఏర్పాటు చేసిన ప్రచార వాహనం జిల్లాలోని అన్ని గ్రామాలను సందర్శిస్తుందని, తెలంగాణ సాంస్కృతి సారధి కళాకారుల ద్వారా నీటి సంరక్షణ, నీటి పొదుపు ,ఉన్న నీటి వనరులను ఎలా వినియోగించుకోవాలో వాటికి సంబంధించిన



చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించడం తో పాటు,నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా కమ్యూనిటీ సోక్ పిట్లు, వ్యక్తిగత సోక్ పిట్లు, నీటిని వృద్ధిపరిచేందుకు తోడ్పడే ఫామ్ పాండ్స్ ,నీటి సంరక్షణ కట్టడాలపై ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తున్నట్టు చెప్పారు. జిల్లాలోని ప్రజలందరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని, నీటి వనరులను సంరక్షించుకోవాలని, నీటి సంరక్షణకు చర్యలు చేపట్టాలని, నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములై సహకరించాలని కోరారు.
నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వర్షపు నీటిని సంరక్షించుకోవడం చాలా ముఖ్యమని, నీటిని పొదుపుగా వాడుకుంటే వచ్చే తరాల వారికి నీటి కొరత లేకుండా చూడవచ్చని, ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవాలని, భావితరాలను దృష్టిలో ఉంచుకొని నీటి సంరక్షణ కార్యక్రమాలు చేపట్టాలని, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇల్లు నిర్మించుకునే వారికి తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మించుకునేలా చూస్తామని, నీటి సంరక్షణ చర్యలపై కార్పొరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు,స్థానిక కార్పొరేటర్ వున్న జ్ఞానేశ్వరి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, డిఆర్డిఏ సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా బొల్లారం డివిజన్ అభివృద్ధి

- **ఒకే రోజు 19 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు, మే 11, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
రాజకీయాలకు అతీతంగా బొల్లారం డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం బొల్లారం డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్, బీసీ కాలనీ, బీరప్ప బస్తి, గాంధీ నగర్, ఐడిఎ కాలనీ, కె.బి.ఆర్ కాలనీ, లక్ష్మీ నగర్, శ్రీ రామ్ నగర్, వైఎస్ఆర్ కాలనీలలో 19 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, యూజీడి నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బొల్లారం



డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నామని తెలిపారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న తాగునీటి సమస్యను సైతం పరిష్కరించడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు రూపకల్పన చేయబోతున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మాజీ జడ్పిటిసి బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, చంద్రారెడ్డి, సిఐ రవీందర్ రెడ్డి, ఈఈ సురేష్, డిఈ వెంకటరమణ, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోధనా పద్ధతులపై గీతంలో శిక్షణ

- **భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు వృత్తి వికాస కార్యక్రమం**
- **శిక్షణలో ఐఐటీ, ఐఐఎస్సీ, బార్క్ నిపుణులు**

**పటాన్ చెరు, మే 11, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని, భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'అధునాతన భావనలు, బోధనా పద్ధతులు, విద్యా సాధనాలు' అనే అంశంపై భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు మూడు రోజుల రెసిడెన్షియల్ వృత్తి వికాస కార్యక్రమాన్ని (ఆర్పీడీపీ) జూన్ 1 నుంచి 3 వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇండియన్ ఫిజిక్స్ అసోసియేట్ (ఐపీఏ) విశాఖ చాప్టర్ సహకారంతో, గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ భాగస్వామ్యంతో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. భావనాత్మక అవగాహనను ప్రయోగాత్మక అభ్యాసం, సమకాలీన బోధనా పద్ధతులతో అనుసంధానించడం ద్వారా పాఠశాల, యూజీ స్థాయిలో భౌతిక శాస్త్ర విద్యను బలోపేతం చేయడానికి దీనిని రూపొందించారు. తరగతి గదులలో శాస్త్రీయ జిజ్ఞాస, చురుకైన అభ్యాసం, భావనా స్పష్టత, ప్రత్యక్ష ప్రయోగాలను ప్రోత్సహించే వినూత్న బోధనా పద్ధతుల కోసం పెరుగుతున్న అవసరాన్ని తీర్చడమే ఈ కార్యక్రమ లక్ష్యం. ప్రముఖ సంస్థల నుంచి విశిష్ట విద్యావేత్తలు, అధ్యాపకులు, పరిశోధకుల ను ఒకచోట చేర్చి, ఇందులో పాల్గొనే వారికి భౌతికశాస్త్రం లోని అధునాతన భావనలు, ఆధునిక విద్యా సాధనాలు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయోగాత్మక పద్ధతులు, అనుకరణలు, ఐసీటీ ఆధారిత బోధన, విద్యార్థి మూల్యాంకన వ్యూహాలపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పిస్తారు. గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కు చెందిన అధ్యాపక బృందం బోధనా పద్ధతులు, అభ్యాసన సిద్ధాంతాల పై ప్రత్యేక సెషన్లను కూడా నిర్వహించి, ఈ కార్యక్రమాన్ని లక్ష్యాన్ని మరింత సుసంపన్నం చేయనుంది. ఈ మూడు రోజుల కార్యక్రమంలో విద్యుదయస్కాంత సిద్ధాంతం, ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్, సూపర్ కండక్టివిటీ, అయస్కాంతత్వం, అణు వికిరణం, ప్రయోగాత్మక ప్రదర్శనలు, స్వయంగా తయారు చేసుకునే భౌతిక శాస్త్ర కిట్లు, తరగతి గది బోధనా పద్ధతులు, అభ్యసన మూల్యాంకన పద్ధతులు వంటి అంశాలు ఉంటాయి. ఈ శిక్షణా కార్యక్రమంలో గీతం సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ఎస్.అనంత రామకృష్ణ; విశిష్ట విజిటింగ్ ఆచార్యుడు ప్రొఫెసర్ బి.వి.ఆర్. టాటా; ఐఐటీ మద్రాసు ఆచార్యుడు ప్రొఫెసర్ టి.ఎస్. నటరాజన్; బెంగళూరులోని ఐఐఎస్ సీకి చెందిన ప్రొఫెసర్ విబోర్ సింగ్ వంటి నిపుణులు పాల్గొంటారు. అలాగే గీతం విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ జి.రవి కుమార్; బాబా అణు శక్తి సంస్థ పూర్వ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి.ఎ. రామారావు; మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం ఆచార్యులు ప్రొఫెసర్ వనజ, ముంబైలోని టాటా ప్రాథమిక పరిశోధనా సంస్థ, హోమీ భాభా విద్యా సంస్థకు చెందిన ప్రొఫెసర్ దీపాచారి తదితరులు పాల్గొని, సదస్యులకు తగిన మార్గదర్శనం చేయనున్నారు. ఈ కార్యక్రమం పాఠశాల స్థాయి భౌతిక శాస్త్రం, విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుల కోసం ఉద్దేశించారు. భౌతికశాస్త్ర విద్యలో ఉత్తమ పద్ధతులు, వినూత్న విధానాలను పంచుకోవడానికి ఒక సహకార వేదికను సృష్టించడం దీని లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ జి.సాయిప్రీతి, డాక్టర్ టి.విశ్వం సమన్వయం చేస్తున్నారు. ఆసక్తి ఉన్నవారు తమ పేర్ల నమోదు, ఇతరత్రా వివరాల కోసం కార్యక్రమ సమన్వయకర్తలు షామాబీ (77802 74121), గోపీకృష్ణ (87120 18815) లను సంప్రదించవచ్చు.

# యామాపూర్‌లో నిరుపేద కుటుంబానికి అండగా అమ్మా చారిటబుల్ ట్రస్ట్

**ఇబ్రహీంపట్నం మే 11 (తెలంగాణ వాణి విలేఖరి)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ గ్రామంలో ఓ నిరుపేద కుటుంబానికి చెందిన గుడిసె ఆదివారం షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో గుడిసెలో ఉన్న సామగ్రి మొత్తం దగ్ధమై కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడింది. ఈ ఘటనను సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న అమ్మా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పుల్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు, పిల్లలకు బట్టలు అందజేశారు. ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు రావాలని, ఇందుకు అమ్మా చారిటబుల్ ట్రస్ట్‌ను సంప్రదించాలని పుల్ల శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో యామాపూర్ సర్పంచ్ కనక నాగేష్,మాజీ సర్పంచ్ తలారి ఆనంద్, కాస ప్రశాంత్,విగ్నేష్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



## పదవ తరగతిలో డిండి మండల టాపరుకు రవీంద్రభారతిలో ఘన సన్మానం

**డిండి మే 11( తెలంగాణ వాణి ప్రతినిధి)**



డిండి మండల టాపర్‌గా పెద్దతండా బిడ్డకు రవీంద్రభారతిలో ఘనంగా సన్మానం చదువులో రాణించి కన్నవారికి, పుట్టిన ఊరికి పేరు తేవడమే అసలైన విజయం అని పెద్దతండా విద్యార్థి కాట్రవత్ ప్రభాస్ నిరూపించాడు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా నిర్వహించిన మహాత్మా జ్యోతిబాపూలే ప్రతిభా పురస్కారాలు - 2026 కార్యక్రమంలో ప్రభాస్ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నాడు. మల్లు రవి చేతుల మీదుగా పురస్కారంగండ్లపల్లి మండల స్థాయి ఎస్‌ఎస్సి ఫలితాల్లో టాపర్‌గా నిలిచిన ప్రభాస్‌కు, ముఖ్య అతిథిగా విచ్చేసిన మల్లు రవి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందజేశారు. రాష్ట్ర స్థాయి వేదికపై మండల టాపర్‌గా గుర్తింపు పొందడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పాల్గొన్న ముఖ్యులుఈ ఆత్మీయ సన్మాన మహోత్సవంలో ప్రభాస్‌తో పాటు చెరుకుపల్లి హైస్కూల్ హెచ్.ఎం గోప్యా నాయక్ పెద్దతండా సర్పంచ్ చిట్టెమ్మ శంకర్ సీనియర్ ఉపాధ్యాయులు నవీన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన తండాకు చెందిన విద్యార్థి ఇంతటి ఉన్నత స్థాయి వేదికపై అవార్డు అందుకోవడం గర్వకారణమని కొనియాడారు. ప్రభాస్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలిపారు.

## ఇబ్రహీంపట్నం ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపు ప్రారంభం.




**ఇబ్రహీంపట్నం మే 11 (తెలంగాణ వాణి విలేకరి)**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపును గ్రామ సర్పంచ్ బద్దం గోపి ప్రారంభించారు.సర్పంచ్ మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంపు లో ఏ పాఠశాల విద్యార్థులైన చేరవచ్చునని తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి మండల విద్యాధికారి బండారి మధు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించినటువంటి ఈ సమ్మర్ క్యాంపులో 6 నుండి 9వ తరగతి చదివే విద్యార్థులు చేరవచ్చునని తెలిపారు. సమ్మర్ క్యాంపులో విద్యార్థినీ విద్యార్థులకు డ్రాయింగ్,రైటింగ్ స్కిల్స్, క్లాసికల్ డాన్స్, మ్యూజిక్,చెస్ లాంటి ఇండోర్ గేమ్స్,కబడ్డీ లాంటి అవుట్డోర్ గేమ్స్ ,పర్సనాలిటీ డెవలప్మెంట్ , సింపుల్ మ్యాథమెటిక్స్,అబాకస్ ,సింపుల్ సైన్స్ ఎక్స్పరిమెంట్స్ వంటివి నేర్పడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు నోట్ బుక్, పెన్ను,స్నాక్స్ కూడా అందించడం జరుగుతుందని తెలిపారు కావున ఏ పాఠశాలలో చదివే విద్యార్థులైన ఈ సమ్మర్ క్యాంపులో చేరవచ్చునని తెలిపారు.సమ్మర్ క్యాంపులో చేరే విద్యార్థులు తల్లిదండ్రుల అంగీకార పత్రం క్యాంపు కోఆర్డినేటర్ కు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చిన్నయ్య,పిఎసిఎస్ చైర్మన్ పవన్ నాయకులు పంతంగి వెంకటేష్,పిట్టల వంశీ, సిఆర్పిలు రవీందర్, శివరాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలికకు న్యాయం జరిగే వరకు మేము ఊరుకోము :

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**మేడ్చల్ జిల్లా (తెలంగాణ వాణి) మే 11: చిలుక నగర్**



బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రాష్ట్రంలో మైనర్ బాలిక పై జరిగిన ఘటనను ఉద్దేశించి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. బండి సంజయ్ కుమారుడు భగీరత్ మైనర్ బాలిక అని తెలిసి కూడా అత్యాచారానికి ఒడిగట్టాడు అని అన్నారు. సామాన్య ప్రజలకు ఒక న్యాయం పలుకుబడి రాజకీయ అండదండలు ఉన్నవారికి ఒక న్యాయమా అని ప్రశ్నించారు? ఇది సామాన్యమైన కేసు కాదు ఒక ఆడపిల్ల భవిష్యత్తు నాశనం చేసిన వారికి కఠిన శిక్ష పడాల్సిందే. బండి సంజయ్ తన కుమారుడు తో గాని ఎలాంటి వ్యక్తిగత సమస్యలు లేవని కేవలం ఇది ఒక మైనర్ బాలిక కు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ గాని నేను గాని ఆ బాలికకు జరిగిన అన్యాయం కోసం ప్రభుత్వాన్ని చట్టాలని విజ్ఞప్తి చేసేది ఒక్కటే తనకు తగిన న్యాయం జరగాలి అని కోరుకుంటున్నాం. రాజకీయ అండదండలతో సాక్షాలు తారుమారు చేయకుండా తనకు న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి ని కోరుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ ముఖ్య కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహణ.

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్, మే : 11 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**

పోలీసు ముఖ్య కార్యాలయం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదుదారులు విచ్చేసి నేరుగా జిల్లా ఎస్పీకి తమ సమస్యలను తెలియజేశారు, విన్న వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా జిల్లా ఎస్పీ బాధితుల సమస్యలను పరిష్కరించడానికి ఆదేశాలను జారీ చేయడం జరిగింది. బాధితుల సమస్యల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. సమస్యలను పరిష్కరించినప్పుడు పోలీసు వ్యవస్థ పై ఉన్న నమ్మకం మరింత పెంపొందించబడుతుందని, ప్రజలలో పోలీసుల పట్ల ఉన్న గౌరవం పెరుగుతుందని తెలిపారు. బాధితులకు అన్యాయం చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసు ముఖ్య కార్యాలయంలో 29 ఫిర్యాదులను నమోదు కాగా అందులో భార్యాభర్తల సమస్యలు, కుటుంబ సమస్యలు, కేసుల సమస్యలు, భూ సమస్యలు ఉన్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపేందుకు జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని, ప్రశాంతమైన వాతావరణంలో జిల్లా కొనసాగడానికి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని, వాటిని తుడిచి పెట్టే దిశలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని తెలిపారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల సమాచారం అయినా 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, సిబ్బంది వామన్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ రక్షణకు కరాటే దోహదం

- ప్రతి ఒక్కరు స్వీయ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి
- క్రీడల పట్ల ఆసక్తి కలిగిన ఎమ్మెల్యే దొరకడం అదృష్టం
- సినీ నటుడు సుమన్..
- పటాన్చెరులో అట్టహాసంగా ముగిసిన గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక 10వ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు..
- విజేతలకు సినీ నటుడు సుమన్ తో కలిసి బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరు, మే 11 (తెలంగాణ వాణి రిపోర్టర్)**






ప్రస్తుత సమాజంలో స్వీయ రక్షణ కోసం విద్యార్థినిలు, మహిళలు తప్పకుండా కరాటే నేర్చుకోవాలని, దీని ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక ధారుఢ్యత లభిస్తుందని సినీ నటుడు సుమన్ అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధి లోని భారతరత్న పీవీ నరసింహారావు ఆడిటోరియంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సౌజన్యంతో, లక్కీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక పదవ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం విజేతలకు బహుమతులు అంద జేశారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హీరో సుమన్ మాట్లాడుతూ క్రీడల పట్ల ఆసక్తి కలిగి.. నిరంతరం క్రీడల అభివృద్ధికి నిబద్ధతతో కృషి చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దొరకడం పటాన్ చెరు నియోజక వర్గం ప్రజల అదృష్టమని అన్నారు. గత పది సంవత్సరాలుగా జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలకు సహకారం అందించడం పట్ల అభినందనలు తెలిపారు. తాను విద్యార్థి దశ నుండి మార్షల్ ఆర్ట్స్ ని నేర్చుకోవడం ప్రారంభించామని.. 50 సంవత్సరాలు గడిచిన ఇంకా ఆసక్తి తగ్గలేదని తెలిపారు. చదువుతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా ఏడాది పొడవునా వివిధ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడలకు పటాన్చెరు కేంద్రంగా నిలవడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, వెంకటేష్, షకీల్, రామ్మోహన్, వినోద్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలి

**సామాజిక కార్యకర్త డా:వేల్పుల శంకర్**

**కోహెడ, మే 11 (తెలంగాణ వాణి విలేకరి)**



సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని బాడుగుల చెరువు ఊరగుట్ట ప్రాంతంలో గల ఐకెపి కొనుగోలు కేంద్రలో వరి ధాన్యం కుప్పలు కుప్పలుగా పేరుకుపోవడం జరిగింది.వరి కోతలు పూర్తిగాకాగా వరికోసి నెల రోజులు గడిచినప్పటికీ రైతుల వరి ధాన్యం కళ్ళంలోనే ఉండడం జరుగుతుంది. మద్దతు ధర ?20 తగ్గించి కూడా ఎందుకు కొనుగోలు చేయడం లేదు? ఏ గ్రేట్ వడ్లను బి గ్రేడ్ గా తీసుకుంతున్న మిల్లర్లు వరి ధాన్యం కటింగ్ పేరుతో మిల్లర్లు తాలు,మట్టి బిల్లలు,అవుట్ టర్న్,వెయిట్ లాస్ పేరుతో కటింగ్ చేస్తున్న మిల్లర్లు..41 కిలో 100 గ్రాములు 200 గ్రాములు వరి ధాన్యం జోకినప్పటికీ తక్కువగా వస్తుందని మిల్లర్లు తెలియజేస్తున్నారు.ఐకెపి మిల్లర్ల తూకంలో ఎలా తేడా వస్తుందా..ఐకెపి సెంటర్లో కాంటకు తాళాలు వేసింది. అధికారులే కదా? మిల్లర్ల కాంటాకు తాళాలు వేసింది ఎవరు మరి?ఐకెపి మిల్లర్ల కాంటాకు తేడా ఏమిటి ? ఎందుకు హెచ్చుతగ్గులు వస్తున్నాయి.ఈ కోతల వల్ల రైతుల నష్టపోతున్నారు. ఐకెపి సెంటర్లలో మౌలిక వసతులు కల్పించాలి లారీ మిల్లుల వద్ద అన్లోడ్ చేస్తున్నప్పుడు ఒక్కొక్క లారీకి మూడు రోజులు అవుతుంది దీని గల కారణాలు తెలుసుకొని అధికారులు సమస్య ను పరిష్కరించాలని కోరడం జరుగుతుంది.దీని విషయమై జిల్లా సివిల్ సప్లై అధికారి డిసిఎస్ఓ ను చారవాణి ద్వారా మాట్లాడి తెలుసుకోవడం జరిగింది.వర్షాలు వచ్చే పరిస్థితిలు ఉన్నందువలన కొనుగోలు వేగవంత చేయాలని కోరడం జరిగింది.డిసిఎస్ఓ సిద్దిపేట జిల్లాలో రోజుకు ఐదు నుంచి 6 మెట్రిక్ టన్ల వరి కొనుగోలు జరుగుతుంది అని చెప్పినట్లు తెలిపారు.జిల్లాలోని 420 ఐకెపి సెంటర్లోని వివిధ సమస్యలను వెంట వెంటనే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.సమస్యలున్న సెంటర్లో వెంట వెంటనే పరిష్కరిస్తామని తెలియడం జరిగింది.లారీలు రాని పరిస్థితుల్లో ట్రాక్టర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.కోహెడ గ్రామంలో కొందరు రైతులు డీసీఎం వ్యానులో వరి ధాన్యాన్ని మిల్లర్లకు తీసుకపోవడం జరుగుతుంది. ఈ యొక్క డీసీఎం చార్జీలు రైతు భరించవలసి ఉంటుంది తర్వాత రైతుల అకౌంట్లో ఈ డబ్బులు జమ అవుతాయని అధికారులు తెలిపారని రైతులు తెలియజేశారు.వర్షాలు పడే పరిస్థితులు ఉన్నందువలన వెంటనే ధాన్యానికి కొనుగోలు చేయాలని వేల్పుల శంకర్ డిమాండ్ చేశామని తెలిపారు.

## విత్తన సంస్థ పంపిణీ చేసే సీడ్స్ రైతులు వినియోగించేలా ప్రోత్సహించాలి

**రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మెన్ అన్వేష్ రెడ్డి.**

**నిర్మల్, మే:11(తెలంగాణ వాణి ప్రతినిధి)**




రాష్ట్ర విత్తన సంస్థ పంపిణీ చేసే సీడ్స్ రైతులు వినియోగించేలా రైతులను ప్రోత్సహించాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మెన్ అన్వేష్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మెన్ అన్వేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తో కలిసి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మెన్ మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి, వారి ఉన్నతికి విత్తన సంస్థ పనిచేస్తుందని, డీలర్లు అందరూ ప్రభుత్వం తయారు చేసే విత్తనాలు రైతులు సాగు చేసుకునేలాగా ప్రచారం కల్పించాలన్నారు. విత్తనాభివృద్ధి సంస్థ పంపిణీ చేసే విత్తనాలు అన్ని నాణ్యతా పరంగా ఉత్తమమైనవి అని అన్నారు. ధర తక్కువ ఉండటంతో పాటుగా, దిగుబడి కూడా అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. అనుమతులు లేని ప్రైవేట్ విత్తనాల కంపెనీలు రైతులను ప్రలోభాలకు గురిచేస్తూ, నాసిరకం విత్తనాలు అమ్ముతున్నాయని వివరించారు. దీని ద్వారా రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. డీలర్లు ఎట్టిపరిస్థితుల్లో నకిలీ విత్తనాలు విత్తనాలు రైతులకు అమ్మరాదని హెచ్చరించారు. సహకార సంఘాలు, మహిళా సంఘాలు విత్తన సంస్థ యొక్క విత్తనాలు రైతులకు అందించాలని తెలిపారు.

**విత్తనాభివృద్ధి సంస్థ సీడ్స్ వల్ల రైతులకు లాభాలు:**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**

విత్తనాభివృద్ధి సంస్థ సరఫరా చేసే విత్తనాలు వల్ల రైతులకు చాలా లాభాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. సంస్థ తయారు చేసే విత్తనాలు అన్ని ఎన్నో నాణ్యతా పరీక్షల తర్వాత విపణిలోకి వస్తాయన్నారు. ఈ విత్తనాలు సాగు చేయడం ద్వారా రైతులు ఎక్కువ లాభాలు పొందగలుగుతారని చెప్పారు. అలాగే నకిలీ విత్తనాల నుంచి కూడా రైతులు నష్టపోకుండా ఉంటారని అన్నారు. విత్తన డీలర్లు అందరూ రైతులు ప్రభుత్వం సరఫరా చేసే విత్తనాలు వినియోగించేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సమావేశంలో నిర్మల్, ఆదిలాబాద్ వ్యవసాయ శాఖ అధికారులు అంజి ప్రసాద్, శ్రీధర్, డిఆర్డిఓ విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు భీమ్ రెడ్డి, అబ్దుల్ హాది, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, ఇతర అధికారులు, విత్తన డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత:జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్, మే : 11 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**



దివ్యాంగుల సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన -ప్రగతిప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా స్థానిక డైట్ కళాశాల ఆవరణలో విద్యాశాఖ, సమగ్ర శిక్షా, ఎలింకో సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగ చిన్నారులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుమారు 250 మంది దివ్యాంగ చిన్నారులకు వారి అవసరాలకు తగినట్లుగా వివిధ రకాల సహాయక పరికరాలను పంపిణీ చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. వారి కోసం గతంలో నిర్వహించిన రిజిస్ట్రేషన్ల ద్వారా ఇప్పటికే సదరం సర్టిఫికేట్లు, పెన్షన్ల సమస్యలను పరిష్కరించామని, ఇంకా పెన్షన్లు రాని అర్హులైన చిన్నారులందరికీ త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలో దివ్యాంగ చిన్నారుల కోసం సుమారు 2 కోట్లతో ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాల వసతి కల్పించేందుకు సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేశామని వెల్లడించారు. చిన్నారుల భవిష్యత్తు కోసం వారిని క్రమం తప్పకుండా భవితా కేంద్రాలకు, పాఠశాలలకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. పాఠశాలలకు రాలేని స్థితిలో ఉన్న పిల్లలకు 'హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్' అందిస్తామని, ప్రతి గురువారం వైద్యుల ద్వారా స్పీచ్ థెరపీ వంటి సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. చిన్నారులు ఈ ఉపకరణాలను వాడుతూ నిరంతరం అభ్యాసం చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ఆకాంక్షించారు. ఆర్థిక స్వావలంబన దిశగా 18 ఏళ్లు నిండిన దివ్యాంగులకు లేదా వారి తల్లిదండ్రులకు కిరాణా దుకాణాలు, జిరాక్స్ సెంటర్లు వంటి చిన్న తరహా యూనిట్ల ఏర్పాటుకు ఆర్థిక పునరావాస పథకాల కింద మద్దతు ఇస్తామని, అర్హులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

అనంతరం కలెక్టర్ అధికారులతో కలిసి దివ్యాంగ చిన్నారులకు ఉపకరణాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, డిఆర్డీఓ రవీందర్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, కోఆర్డినేటర్ తిరుపతి, ఏంఈఓ సోమయ్య, ఎలింకో ప్రతినిధులు రోహిణి, దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంగవైకల్యం భారం కాదు

- వారికి ఏదో ఒక ప్రతిభ ఉంటుంది
- దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే

**నిజామాబాద్ మే 11: (తెలంగాణ వాణి ప్రతినిధి)**



అంగవైకల్యం భారం కాదని, వారికి సేవ చేసే భాగ్యంగా భావించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. సమగ్ర శిక్ష, విద్యాశాఖ, అలింకో సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని చంద్రశేఖర్ కాలనీలో దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పిల్లలకు అంగ వైకల్యం ఉందని బాధపడొద్దన్నారు. భవిత కేంద్రాల్లో అందజేస్తున్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అంగ వైకల్యం ఉన్న విద్యార్థులకు భగవంతుడు ఏదో ఒక ప్రతిభను ఇస్తాడన్నారు. లూయిస్ బ్రెయిలీ, అంధ సంగీత మేధావి రవీంద్ర జైన్, దివ్యాంగ నృత్య కళాకారిని సుధాచంద్రన్ లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఉపకరణాలను అందజేయడంతో పాటు భవిత కేంద్రాలను నిర్మిస్తుందని చెప్పారు. సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి వికలాంగుల పెన్షన్ ఇచ్చేలా ప్రభుత్వం చొరవ చూపాలని పేర్కొన్నారు. అలాగే కొత్త పెన్షన్లను కూడా అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేకసార్లు మంత్రులు అధికారుల దృష్టికి తీసుకెళ్లానన్నారు. తొందరలోనే సీఎం రేవంత్ రెడ్డిని కలిసి లేఖనందిస్తానని తెలిపారు. అనంతరం 393 మంది విద్యార్థులకు 34 లక్షల విలువ గల ఉపకరణాలను అందజేశారు. అంతకుముందు నూతనంగా నిర్మించిన భవిత కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డిఇఓ అశోక్, ఎంఈవో లు సాయారెడ్డి, ఎన్ఆర్ గౌడ్, ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్, ఆ లింకో ప్రతినిధులు డాక్టర్ ప్రత్యూష్, 39 వ డివిజన్ కార్పొరేటర్ జ్యోతి మురళి, బీజేపీ నాయకులు ప్రభాకర్ పవన్ ముందడ, కైరం కొండ మురళి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత:జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్, మే : 11 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**

దివ్యాంగుల సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన -ప్రగతిప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా స్థానిక డైట్ కళాశాల ఆవరణలో విద్యాశాఖ, సమగ్ర శిక్షా, ఎలింకో సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగ చిన్నారులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుమారు 250 మంది దివ్యాంగ చిన్నారులకు వారి అవసరాలకు తగినట్లుగా వివిధ రకాల సహాయక పరికరాలను పంపిణీ చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. వారి కోసం గతంలో నిర్వహించిన రిజిస్ట్రేషన్ల ద్వారా ఇప్పటికే సదరం సర్టిఫికేట్లు, పెన్షన్ల సమస్యలను పరిష్కరించామని, ఇంకా పెన్షన్లు రాని అర్హులైన చిన్నారులందరికీ త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలో దివ్యాంగ చిన్నారుల కోసం సుమారు 2 కోట్లతో ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాల వసతి కల్పించేందుకు సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేశామని వెల్లడించారు. చిన్నారుల భవిష్యత్తు కోసం వారిని క్రమం తప్పకుండా భవితా కేంద్రాలకు, పాఠశాలలకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. పాఠశాలలకు రాలేని స్థితిలో ఉన్న పిల్లలకు 'హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్' అందిస్తామని, ప్రతి గురువారం వైద్యుల ద్వారా స్పీచ్ థెరపీ వంటి సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. చిన్నారులు ఈ ఉపకరణాలను వాడుతూ నిరంతరం అభ్యాసం చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ఆకాంక్షించారు. ఆర్థిక స్వావలంబన దిశగా 18 ఏళ్లు నిండిన దివ్యాంగులకు లేదా వారి తల్లిదండ్రులకు కిరాణా దుకాణాలు, జిరాక్స్ సెంటర్లు వంటి చిన్న తరహా యూనిట్ల ఏర్పాటుకు ఆర్థిక పునరావాస పథకాల కింద మద్దతు ఇస్తామని, అర్హులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

**అనంతరం కలెక్టర్ అధికారులతో కలిసి దివ్యాంగ చిన్నారులకు ఉపకరణాలు అందజేశారు.**

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, డిఆర్డీఓ రవీందర్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, కోఆర్డినేటర్ తిరుపతి, ఏంఈఓ సోమయ్య, ఎలింకో ప్రతినిధులు రోహిణి, దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భైంసా పట్టణంలో కిసాన్ సేవ సమితి ఆధ్వర్యంలో అంబలి పంపిణీ ప్రారంభం



**నిర్మల్ - భైంసా: మే11(తెలంగాణ వాణి ప్రతినిధి)**

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని కిసాన్ గల్లీలో కిసాన్ సేవ సమితి ఆధ్వర్యంలో అంబలి పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మరియు భైంసా మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి హాజరై అంబలి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరియు మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు దోహదపడే ఉద్దేశంతో కిసాన్ సేవ సమితి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రజలు అంబలిని వినియోగించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రాము,గల్లి సర్పంచ్ రాజలింగు,కౌన్సిలర్లు ప్రవీణ్, శ్రీనివాస్,దిలీప్,సుభాష్,రాహుల్, రైతులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# భైంసాలో డాక్టర్ ప్రీతమ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం



**నిర్మల్ - భైంసా: మే11(తెలంగాణ వాణి ప్రతినిధి)**

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో డాక్టర్ ప్రీతమ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆసుపత్రిని ప్రారంభించి వినూత్న వైద్య పరికరాలతో ఏర్పాటు చేసిన ఆధునిక సదుపాయాలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఆధునిక సాంకేతికతతో ఆసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం ఆసుపత్రి నిర్వాహకులను అభినందించిన ఎమ్మెల్యే ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి, కౌన్సిలర్లు, డాక్టర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండ్ల గణన ప్రక్రియను నిర్ణిత గడువులోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**

**నిర్మల్, మే:11(తెలంగాణ వాణి ప్రతినిధి)**

జనగణన ప్రక్రియలో భాగమైన హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం, నిర్మల్ గ్రామీణ మండలం తల్వేద గ్రామంలో జనగణనకు సంబంధించి చేపట్టిన హౌస్ లిస్టింగ్ ప్రక్రియ తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హౌస్ లిస్టింగ్ ప్రక్రియకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జనగణన ప్రక్రియలో ఇండ్ల గణన అనేది అత్యంత కీలకమని అన్నారు. నిర్ణీత గడువులోగా హౌస్ లిస్టింగ్ ప్రక్రియను ఎటువంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని వివరించారు. నిబంధనల



ప్రకారం జనగణనకు సంబంధించి ఇంటి నంబర్లను కేటాయించాలని చెప్పారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి, జిపిఓలు జనగణన అధికారుల వెంబడి ఉండాలని పేర్కొన్నారు. జనగణన అధికారులకు అందించిన ఎన్యుమరేషన్ కిట్ లను పరిశీలించారు. జనగణ అధికారులు తప్పనిసరిగా తమ వెంట ఓఆర్ఎస్ పొట్లాలు ఉంచుకోవాలని సూచించారు. ఎండలు అధికంగా ఉన్నాయని, అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ హౌస్ లిస్టింగ్ ప్రక్రియను చేపట్టాలన్నారు. స్థానికులతో మాట్లాడుతూ, జనగణన ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలన్నారు. అధికారులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పి వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఓ జీవరత్నం, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపిఓ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ లక్ష్మి, జనగణన అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తుల సమస్యలను పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు**

**ములుగు మే 11 (తెలంగాణ వాణి)**

ప్రజావాణి కార్యక్రమంలో అర్జిదారులు అందించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, డివిజనల్ స్థాయి ప్రజావాణిలో ఆర్డీఓ వెంకటేష్ ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 67 దరఖాస్తులు రాగా, వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 11, పెన్షన్లకు 20, ఉపాధి కల్పన 01, ఇతర శాఖలకు సంబంధించినవి 13, డివిజనల్ స్థాయిలో భూ సమస్యలకు సంబంధించి 21, సీనియర్ సిటిజన్ 01 దరఖాస్తులు అందాయి.ప్రజల సమస్యల దరఖాస్తులను నేరుగా జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత



శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. డివిజన్ స్థాయిలో అందిన భూ సమస్యల దరఖాస్తులను వెంటనే తాసిల్దార్లకు ఆన్‌లైన్‌లో ఫార్వర్డ్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు.ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలపై దరఖాస్తులు అందించిన వారు తమ దరఖాస్తు స్థితిగతులను అధికారులు అందించిన రసీదు ద్వారా ఆన్లైన్ లో పరిశీలించుకోవచ్చని తెలిపారు.ప్రజావాణి దరఖాస్తులకు అధికారులు ప్రాధాన్యత ఇచ్చి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, వాటి స్థితిగతులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీదేవిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా యాసారపు నరసింహారావును ఏకగ్రీవంగా ఎంపిక చేయాలి

**తూము చౌదరి పిలుపు**

**లక్ష్మీదేవిపల్లి మే 11 (తెలంగాణ వాణి)**

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి యాసారపు నరసింహారావును ఏకగ్రీవంగా ఎంపిక చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి కోరారు. ఈ మేరకు మండలంలోని 31 గ్రామ పంచాయతీల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులతో సోమవారం లక్ష్మీదేవిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించి ఏకగ్రీవ తీర్మానాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తూము చౌదరి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, కార్యకర్తలకు అండగా ఉండటంలో నరసింహారావు మొదటి నుండి క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపి రామసహాయం



రఘురామిరెడ్డి ని కలిసి నరసింహారావు పేరును ప్రతిపాదించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీల కాంగ్రెస్ కమిటీలు యాసారపు నరసింహారావు అభ్యర్థిత్వానికి మద్దతుగా తీర్మానం చేసి పంపాలని కోరారు. ఈ తీర్మానాల ద్వారా ప్రజల మరియు కార్యకర్తల అభీష్టాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రఘురామిరెడ్డి విన్నవించనున్నట్లు



పేర్కొన్నారు. అందరినీ కలుపుకొని పోయే నాయకత్వం లక్ష్మీదేవిపల్లి మండలానికి అవసరమని, అందుకే ఏకగ్రీవ ఎంపికకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజప్రతినిధులు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొని నరసింహారావు అభ్యర్థిత్వానికి పూర్తి మద్దతు ప్రకటించారు.

# అక్రమంగా జంతువులను తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం

**ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం మే 11 (తెలంగాణ వాణి)**



రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలను పటిష్టంగా అమలు చేయడంలో భాగంగా అక్రమంగా జంతువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇతర శాఖల అధికారులతో సమన్వయంతో అక్రమ జంతు రవాణాను అరికట్టడానికి పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా తనిఖీలను చేపట్టడం జరుగుతుందని వివరించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పశువుల సంతలు, బక్రీద్ పండుగ దృష్ట్యా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల పనితీరు తదితర విషయాలపై అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలను జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కడైనా చట్ట విరుద్ధంగా ఆవులు,దూడలను అక్రమంగా రవాణా చేసి, వధించడం పూర్తిగా నిషేధమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి జంతువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు 02 అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు, 03అంతర్ జిల్లా చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి, మొత్తం 05 చెక్‌పోస్టుల వద్ద 24/7 నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి చెక్‌పోస్టులో పోలీస్ సిబ్బందితో పాటు పశు సంవర్ధక శాఖ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు కఠినంగా చేపడుతున్నట్లు వెల్లడించారు. జంతువుల రవాణా సమయంలో సంబంధిత చట్టాలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని హెచ్చరించారు. అలాగే అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని, వ్యక్తిగత దాడులు, గుంపులుగా దాడులు చేయడం కూడా శిక్షార్హమైన నేరాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పశువుల అక్రమ రవాణా, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ముఖ్యంగా యువత ఆవేశానికి లోనవకుండా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, మత పెద్దలు యువతకు శాంతి, సామరస్యాలపై అవగాహన కల్పించాలని సూచించారు. సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్,ఫేస్‌బుక్ వంటి వాటిలో పశువుల అక్రమ రవాణాకు సంబంధించి విద్వేషాలను రెచ్చగొట్టేలా మార్ఫింగ్ ఫోటోలు,అసత్య ప్రచారాలు,ప్రేరేపిత పోస్టులు పెట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందుకోసం జిల్లా పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిరంతర నిఘా ఉంచిందని తెలిపారు.ప్రజల్లో భయాందోళనలు కలిగించే రూమర్లు వ్యాప్తి చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని,డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.ప్రతీ పండుగ సందర్భంగా ప్రజలు పరస్పరం మతాలను గౌరవించుకుంటూ,శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.జిల్లాలో శాంతి భద్రతలను కాపాడటానికి ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



# ప్రజావాణి'కి 185 దరఖాస్తులు

**అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

**కరీంనగర్ మే 11(తెలంగాణ వాణి ప్రతినిధి)**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 129 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజన్లో పరిధిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. కరీంనగర్ రెవెన్యూ డివిజన్ కు 40 దరఖాస్తులు, హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ కు 16 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్, రెవిన్యూ డివిజన్లలో వచ్చిన మొత్తం 185 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆర్డీఓ మహేశ్వర్, జెడ్పి సీఈవో శ్రీనివాస్, డి ఆర్ డి ఓ శ్రీధర్, ఏవో సుధాకర్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

- **విద్యా ప్రమాణాల మెరుగుదలకు అంకితభావంతో కృషి చేయాలి**
- **కళాశాల అభివృద్ధికి పూర్తి సహకారం ఉంటుంది**
- **ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం మే 11 (తెలంగాణ వాణి)**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నియోజకవర్గంలోనే ఒక ఆదర్శవంతమైన విద్యాసంస్థగా తీర్చిదిద్దాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లక్ష్మీదేవిపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేద విద్యార్థులకు ఉన్నత చదువులను చేరువ చేయడంలో ప్రభుత్వ కళాశాలల పాత్ర కీలకమని, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోటు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కళాశాలలో అకడమిక్ ప్రణాళికలు, విద్యార్థుల హాజరు శాతం, ల్యాబ్, లైబ్రరీ వసతులపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. అధ్యాపకులు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గనిర్దేశకులుగా నిలవాలని కోరారు. కళాశాల భవన మరమ్మతులు, అదనపు గదుల, సిబ్బంది కొరత, విద్యా పరికరాలు వంటి అంశాలను తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన విద్యా బోధనతో కళాశాల ప్రతిష్టను పెంచాలని ఆయన సిబ్బందికి సూచించారు.



# అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- నిరంతర శ్రమతో ఉన్నత శిఖరాలను చేరుకోవాలి
- పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు పుస్తకాలు అందజేత
- కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు





**కొత్తగూడెం సింగరేణి మే 11 (తెలంగాణ వాణి)**
పోటీ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని విజయం సాధించాలని సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు పేర్కొన్నారు. సోమవారం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు పుస్తకాల పంపిణీ చేసిన అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. రుద్రంపూర్ సి ఈ ఆర్ క్లబ్బులో ఏర్పాటు చేసిన స్టడీ రూమ్‌లో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన పుస్తకాల పంపిణీ చేశామన్నారు. అభ్యర్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదల మరియు నిరంతర శ్రమతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ యువత అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించేందుకు, అవసరమైన అధ్యయన వాతావరణాన్ని కల్పించేందుకు ఇటువంటి స్టడీ రూమ్‌లు, పుస్తకాల పంపిణీ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల అభివృద్ధి కోసం పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంలో కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు తీసుకున్న ప్రత్యేక చొరవను యూనియన్ నాయకులు కొనియాడారు. అభ్యర్థులకు అవసరమైన అధ్యయన వాతావరణం కల్పిస్తూ వారి భవిష్యత్తు పురోగతికి సింగరేణి యాజమాన్యం అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం కోటి రెడ్డి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ముక్కపాటి వెంకటేశ్వర్లు , పర్సనల్ మేనేజర్ తిరుపతి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వి. మల్లికార్జున రావు , ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ , ఐఎన్‌టీయూసీ పిట్ కార్యదర్శి సాగర్ , ఇతర అధికారులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఓటరు ప్రోజెని మ్యాపింగ్‌ను త్వరితగతిన పూర్తి చేయాలి

**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి**




**నిర్మల్,మే:11(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న ఓటరు ప్రోజెని మ్యాపింగ్ కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మ్యాపింగ్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఓటరు ప్రోజెని మ్యాపింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కొన్ని జిల్లాల్లో ప్రక్రియ నెమ్మదిగా కొనసాగుతోందని పేర్కొంటూ, వెనుకబడిన జిల్లాలు ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు జరిగిన మ్యాపింగ్ ప్రక్రియకు సంబంధించిన పురోగతిని జిల్లాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బీఎల్ఓలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. సూపర్వైజర్లు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తూ ప్రతి దశను పరిశీలించాలని తెలిపారు. మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పులు, లోపాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు కావాలని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఎన్నికల శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ కొడుకును వెంటనే అరెస్ట్ చేయాలి

**బాన్సువాడ బిఆర్ ఎస్ నాయకులు**




**ఎల్లారెడ్డి మే 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
బండి సంజయ్ కొడుకును వెంటనే అరెస్ట్ చేసి, బండి సంజయ్ ని కేంద్ర మంత్రిగా తొలగించి మైనర్ బాలికకు న్యాయం చేయాలని బాన్స్ వాడ పట్టణంలోనీ అంబేద్కర్ చౌరస్తా లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధర్నా కార్యక్రమం నిర్వహించి రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, బండి సాయి భగీరథ దిష్టి బొమ్మలు దహనం చేయడం జరిగింది. పోక్సో కేసు 24గంటలో కేసు నమోదు చేయాల్సిన పోలీస్ శాఖ ఇప్పటి వరకు బండి సాయి భగీరథ పైన చేయక పోవడం పెద్ద అనుమానాలకు తావు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షైక్ జూబ్బేర్, మాజీ జిల్లా రైతు బంధు అధ్యక్షులు అంజిరెడ్డి, బీఆర్ఎస్వి మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రవట్టి సాయిబాబా. మున్సిపల్ కౌన్సిలర్ ఖలీల్. ఫెరోజ్.రమేష్ యాదవ్.అక్బర్. బాడీ శ్రీనివాస్. బోడ చందర్. శివ సూరి. ఇషాక్.సాయిలు. అంజి. తదితరులు పాల్గొన్నారు

# దళిత సంఘ నాయకుల ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు సన్మానం

- ఉన్నత చదువులు చదివి అత్యున్నత ఉద్యోగాలు సాధించుకోవాలి
- వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- దళిత సంఘాల నాయకులు బెజ్జంకి సత్యం, గాయత్రి



**కొత్తగూడెం మే 11 (తెలంగాణ వాణి)**
పదవ తరగతిలో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు దళిత సంఘాల ఆధ్వర్యంలో పూల బొకేలు అందించి,పట్టు శాలువలతో ఘనంగా సత్కరించారు. సోమవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం లోని బూడిదగడ్డ బస్తీలో గల బెజ్జంకి సత్యనారాయణ ఇంటి వద్ద ఈ సత్కార కార్యక్రమం జరిగింది. అయితే పదవ తరగతి 2026వ సంవత్సరంలో వివిధ పాఠశాలలో చదివి ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులకు తొలుత స్వీట్లు తినిపించి, శుభాకాంక్షలు చెప్పి సన్మానం చేయడం జరిగింది. 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన మెరుగు భాస్కర్ కుమార్తె కృతిక 600 మార్కులకు గాను 565 మార్కులు సాధించడం జరిగింది. అలాగే ఇనగంటి వీరభద్రం కుమార్తె శ్రీనిజ 600 మార్కులకు గాను 534 మార్కులు సాధించింది. కొమ్ము రాఘవయ్య కుమార్తె భువనేశ్వరి బూడిది గడ్డ ప్రభుత్వ హైస్కూల్లో చదివి 600 మార్కులకు గాను 491 మార్కులు సాధించింది. బెజ్జంకి సత్యనారాయణ కుమారుడు వర్షిక్ రుద్ర కొత్తగూడెం లోని బూడిదిగడ్డ హై స్కూల్లో చదివి 600 మార్కులకు గాను 347 మార్కులు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అంటూ. భావితరాల భవిష్యత్తుకు విద్యావంతులైన విద్యార్థులే పునాది రాయిగా నిలవాలన్నారు. నేటి సమాజంలో చదువుతోనే సంస్కారం, సంపద, గౌరవం అన్నీ వస్తాయని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా గవర్నమెంట్ హై స్కూల్స్ లో, గురుకుల పాఠశాలలో సైతం మేధావులైన మంచి అధ్యాపకులచే విద్య బోధనలు చేయడం జరుగుతుందని వివరించారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ తమ పిల్లలను గవర్నమెంట్ స్కూల్లో చదివిస్తూ విద్యార్థిని విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఫీజ్ రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లాంటి అన్ని స్కీమ్స్ పొందాలని సూచించారు. పిల్లల మంచి భవిష్యత్తు కై పాటుపడాలని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సముద్రాల గాయత్రి, బెజ్జంకి సత్యనారాయణ, వీరభద్రం, ముంత మల్ల విగ్నేష్, బి.జయలక్ష్మి, శిరీష, లావణ్య, శివలక్ష్మి, ఇనగంటి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ కుమారుడి దుశ్చర్యపై కొణిజర్ల బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం

**కొణిజర్ల : మే 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు చేసిన అఘాయిత్యాన్ని కప్పిపుచ్చేందుకు జరుగుతున్న ప్రయత్నాలను నిరసిస్తూ బీఆర్ఎస్ జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు పిలుపు మేరకు, ఈరోజు కొణిజర్ల మండల కేంద్రంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బాధిత రాలికి న్యాయం చేయాల్సిన పోలీసు వ్యవస్థ, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి నిందితుడిని రక్షించేలా వ్యవహరించడం దారుణమని ధ్వజమెత్తారు. కఠినమైన పోక్సో సెక్షన్లను బలహీనపరిచి కేసును నీరుగార్చడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని విమర్శించారు. బాధితురాలికి అండగా ఉంటూ, నిందితులకు శిక్ష పడే వరకు మండల మరియు గ్రామ స్థాయిలో నిరసనలు ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు దేరంగుల బ్రహ్మం, రైతు సమన్వయ సమితి మాజీ కన్వీనర్ కిలారు మాధవరావు, నాయకులు చల్లా మోహన్ రావు, దొడ్డపనేని రామయ్య, సీనియర్ నాయకులు బోడపోతుల బాబు, పాసంగుల పాటి శ్రీను, సర్పంచ్ పోగుల శ్రీను, సర్పంచ్ నూనావత్ శ్రీను, సర్పంచ్ గొల్లమందల ఆదిత్య, ఎస్సి సెల్ నాయకులు చిరంజీవి, మరియు జీడయ్య తదితరులు పాల్గొన్నారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ విశ్రమించదని, ఈ అఘాయిత్యాన్ని ప్రజలందరికీ వివరించేలా గ్రామ గ్రామాన మీడియా సమావేశాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు.



## కలెక్టర్ చేతుల మీదుగా కంటి స్కానింగ్ యంత్రాల పంపిణీ

**ఆదిలాబాద్, మే : 11 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
సదరం క్యాంపులకు వచ్చే చిన్నారులకు కంటి పరీక్షలు నిర్వహించి, వైకల్య శాతాన్ని ఖచ్చితంగా నిర్ధారించేందుకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అత్యాధునిక స్కానింగ్ యంత్రాలను సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యులకు అందజేశారు. ఈ యంత్రాలను సెర్ప్ సీఈఓ ద్వారా హైదరాబాద్ నుండి పంపించగా, వీటిని ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ నుండి ప్రత్యేకంగా తీసుకురావటం జరిగిందన్నారు. ఈ పరికరాల వల్ల జిల్లాలో కంటి వైద్య సేవలు మరింత వేగవంతం కానున్నాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రా, డిఆర్ఓ స్రవంతి, డిఆర్డీఓ రవీందర్, డి. ఎం. ఎచ్. ఓ.డా.నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ డా.జై సింగ్ రాథోడ్, ఏపీఓ శేషారావు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

**హసన్ పర్తి మే11(తెలంగాణ వాణి ప్రతినిధి)**




హసన్ పర్తి పీఎం శ్రీ పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్ వి గిరిరాజ్ గౌడ్, ఏఏపీ సీ చైర్మన్ రజిత ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఈ. సుమాదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మే 11వ తేదీ నుండి మే 25వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరం నిర్వహించబడుతుందని తెలిపారు. విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని విద్యా, నైపుణ్యాభివృద్ధి, డ్రాయింగ్, పెయింటింగ్, వర్క్ ఎడ్యుకేషన్, డాన్స్, మ్యూజిక్, కోడింగ్,ఆటలు, ఫిట్నెస్,ఫన్ గేమ్స్ లాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి ఎంఈఓ శ్రీనివాస్, ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేశ్, ఏఎంఓ మన్ మోహన్ పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ప్రతిభను మెరుగు పరుచుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మరణించిన పోలీసు కుటుంబానికి తోటి సిబ్బంది ఆర్థిక సాయం

**సూర్యాపేట జిల్లా మే 11 (తెలంగాణ వాణి జిల్లా బ్యూరో )**
సూర్యాపేట జిల్లాఎస్పి నరసింహా ఐపిఎస్ గారి చేతుల మీదుగా కుటుంబసభ్యులకు,చెక్కు అందించిన సూర్యాపేట జిల్లా ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది. ఆర్మడ్ రిజర్వ్ పోలీసు విభాగం నందు కానిస్టేబుల్ గా పని చేస్తూ రోడ్డు ప్రమాదంలో ఆ కాలంగా మరణించిన కానిస్టేబుల్ సైదులు కుటుంబానికి తోటి ఆర్మడ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది అండగా నిలిచి సిబ్బంది స్వచ్ఛందంగా సేకరించిన 3 లక్షల రూపాయల చెక్కును ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పి కె. నర సింహ ఐ.పి.ఎస్ గారి చేతులు మీదుగా సైదులు కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తోటి సిబ్బంది కుటుంబ సభ్యులు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకుంటూ ముందుకు రావడం మంచి ఆలోచన అన్నారు. సిబ్బంది అకాలంగా రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరం అన్నారు. ద్విచక్ర వాహనాలపై దూర ప్రయాణాలు చేయ వద్దని, ప్రయాణ సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించాల ని కోరారు. ఆరోగ్యాల పట్ల కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సంక్షేమం ఆర్ఎస్సై సాయిరాం, స్పెషల్ పార్టీ ఆర్ఎస్సై అశోక్, సూర్యాపేట జిల్లా పోలీసుసంఘం అసోసి యేషన్ అధ్యక్షుడు ఎస్సై రాంచందర్ గౌడ్ ఆర్మడ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## ప్రతిభ పొందిన విద్యార్థులను సన్మానించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**రాజపేట మే: 11(తెలంగాణ వాణి విలేఖరి)**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామం సంగిశెట్టి నర్సయ్య మెమోరియల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి ఫలితాలలో రాజాపేట మండల మొదటి ర్యాంకు సాధించిన కీసరి ప్రజ్వల్ కి మరియు రెండవ ర్యాంకు సాధించిన శెట్టి భానుశ్రీ కి ఆలేరు ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య చేతులమీదుగా సన్మానం చేశారు. అలాగే రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి, రఘునాథపురం మాజీ ఎంపీటీసీ శ్రీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ ఆ ఇద్దరి విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాన్ని అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను చేరుకోవాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో రఘునాథపురం గ్రామశాఖ అధ్యక్షులు బింగి రమేష్ యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బల్ల యాదేశ్ యువజన కాంగ్రెస్ రాజాపేట మండల అధ్యక్షులు బల్ల మహేష్ రఘునాథపురం ఉపసర్పంచ్ కలకుంట్ల కల్యాణి రాజు చింతపండు శ్రీనివాస్, చింతపండు శ్రీధర్, చల్లూరు చిన్నపోచయ్య గోలి ఉదయ్ కిరణ్ , గోలి భాను ప్రకాష్ బల్ల హరీష్ కలకుంట్ల సంపత్ డొంకనేన భాస్కర్ పాల్గొన్నారు.

# మిల్లులో ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలి

- రానున్న 15 రోజులు కీలకం
- సమన్వయంతో కొనుగోళ్ల ప్రక్రియ
- మిల్లర్లు, రవాణా ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్:మే 11 (తెలంగాణ వాణి ప్రతినిది)**
ధాన్యం కేటాయించిన రైస్ మిల్లులలో దిగుమతి ప్రక్రియ వేగవంతం చేసి కొనుగోళ్లలో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. కలెక్టరే ట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారు లు,రైస్ మిల్లర్స్,ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ ప్రతిని ధులతో కలెక్టర్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ప్రక్రియ ను మరింత వేగవంతం చేయాలని అన్నారు. తద్వారా కొనుగోలు రవాణా ప్రక్రియలో మరింత వేగం పెరుగుతుందని తెలిపారు. అధికారులు,మిల్లర్లు,రవాణాదారుల సమన్వ యంతోనే కొనుగోళ్ల ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయగ లమని అన్నారు. కొనుగోళ్ల ప్రక్రియ వేగానికి మిల్లర్లు సాధ్యమైన మేర ఎక్కువమం ది హమాలీలను ఏర్పాటు చేయాలని అన్నారు. మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నా రు. రానున్న రెండు వారాల్లో పెద్ద మొత్తంలో ధాన్యం సేకరించాల్సి ఉంటుందని, అందుకు తగిన రీతిలో అందరూ సన్నద్ధంగా ఉండాల ని పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారులు కొనుగో ళ్లను నిరంతరం పర్యవేక్షిం చాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి,ఆర్డిఓ మహేశ్వర్,పౌరసరఫరాల అధికారి నర్సింగరావు,పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీక ాంత్,డి ఆర్ డి ఓ శ్రీధర్,డి సి ఓ రామాను జాచారి,ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రభుత్వ విప్

**విద్యా సమాజ అభివృద్ధికి మూలధారం**




**నకిరేకల్ : మే 11 ( తెలంగాణ పాణి)**
కిరేకల్ పట్టణంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా నకిరేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన విద్యా వారోత్సవాల కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ " విద్య సమాజాభివృద్ధికి మూలధారం. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ నాణ్యమైన విద్య , మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తోంది " అని అన్నారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనుపరిచిన విద్యార్థులకు బహుమతి అందజేసి అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు బాటలు వేస్తున్న ఉపాధ్యాయులను సెలవుతో సత్కరించారు.

## గంగ దేవమ్మ తల్లి పండుగ వేడుకలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**నకిరేకల్ : మే 11 (తెలంగాణ వాణి)**
మండలంలోని మార్రూర్ గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన గంగ దేవమ్మ తల్లి పండుగ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నకిరేకల్ శాసనసభ సభ్యుడు, ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే ఆలయానికి చేరుకుని గంగ దేవమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆనందంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ " మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత. గ్రామ దేవతల ఆశీస్సులతో రైతాంగం, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి. మార్రర్ గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మరో సర్పంచ్ మాజీ ఎంపీటీసీ, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి.

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి: మే,11 (తెలంగాణ వాణి ప్రతినిధి )**

ప్రజావాణి సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ మండలం గట్టుపల్లి గ్రామానికి చెందిన బి. హన్సిక తనకు ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా తహసిల్దార్ కార్యాలయంలో ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వడం లేదని, స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకునేందుకు కుల ధృవీకరణ పత్రం అత్యవసరం అయినందున తనకు వెంటనే కుల ధృవీకరణ పత్రం మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పెద్దపల్లి మండలం భోజన్నపేట గ్రామపంచాయతీకి చెందిన ఆవుల వసంత తనకు ఇంటి నిర్మాణం కోసం ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్న అనుమతి మంజూరు చేయడం లేదని ఇంటిని నిర్మించు కునేందుకు అవసరమైన అనుమతులు మంజూరు అయ్యే విధంగా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.రామగుండం నగరపాలక సంస్థకు చెందిన లింగం వెంకట్ రెడ్డి అయోధ్య నగర్ పరిధిలో ఇంటి యజమాని రేకుల ఇండ్లు నిర్మించుకుని దానికి తగిన పన్ను మాత్రమే చెల్లిస్తున్నారని, 6 సంవత్సరాల క్రితం ఆ రేకులను తొలగించి స్లాబ్ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నప్పటికీ పాత రేకుల ఇంటి పన్ను మాత్రమే చెల్లిస్తూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నందున దానిని పరిశీలించి కొత్త ఇంటికి పన్ను పెనాల్టీతో సహ వసూలు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా రామగుండం మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మానవాళికి సరికొత్త సవాల్, హంటా వైరస్!



కరోనా మహమ్మారి మానవాళికి అశనిపాతంలా దాపురించి అప్పుల ప్రాణాలు, మంచి మంచి వ్యాపారాలు, ఉద్యోగాలను దూరం చేసి సరిగ్గా అయిదు (5) సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఈ తరుణంలో హంటా అనే ఒక వైరస్ మరో సారి జనాలను భయపెడుతోంది

ఎక్కడ పుట్టిందో తెలియని ఈ మహమ్మారి ఇప్పుడు జనాలని వణికిస్తోంది. అయితే ఈ వైరస్ సృష్టిస్తున్న ప్రకంపణం పై ఇంటర్నెట్లో చక్కర్లు కొడుతున్న ఒక యదార్ధ సంఘటన జనాలను భయపెడుతోంది. అదేంటంటే...

నెదర్లాండ్ కు చెందిన ఒక జంట బర్డ్ వాచింగ్ హాబీ కారణంగా దక్షిణ అమెరికా లోని వివిధ ద్వీపాలను సందర్శించేందుకు నవంబర్ 27, 2025 రోజున బయల్దేరారు. వివిధ మార్గాల ద్వారా ప్రయాణం చేస్తూ చిలీ, అర్జెంటీనా, ఉరుగ్వే దేశాలను సందర్శిస్తూ 2025 మార్చి మాసం మద్యకల్లా ఉషా ద్వీపాన్ని చేరుకున్నారు. అక్కడ బర్డ్ వాచింగ్ చేశారు. ఆ ద్వీపంలోని ఎలుకల విసర్జన మూత్రం వంటివి వేడికి ఆరిపోయినప్పుడు వాటిలోని వైరస్ గాలిలో కలిసి అది శ్వాస పీల్చుకునే సమయంలో మానవుని శ్వాస నాళాల్లోకి చేరుకుని, నెమ్మదిగా మరణానికి చేరువ చేస్తుంది. అలా ఆ జంట హంటా వైరస్ ను తమకు తెలియకుండానే క్రూయిజ్ లోకి చేరడానికి కారణమయ్యారు. అయితే ఈ వైరస్ యొక్క ఇంక్యుబేషన్ కాలం 4 నుంచి 8 వారాలు కావడం వలన క్రూయిజ్ ఎక్కేముందు ఆ సిబ్బంది యాత్రికులకు చేసే వైద్య పరీక్షలలో హంటా వైరస్ అనవాలు ఏమాత్రం కనిపించలేదు. ఒకానొక రిమోట్ ద్వీపంలో ఎప్రిల్ 6, 2026 రోజున అకస్మాత్తుగా ఆ జంటలోని పురుషునికి తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తీవ్రమయ్యాయి సరిగ్గా నాలుగు రోజుల అనంతం ఎప్రిల్ 11, 2026న ఆవ్యక్తి మృతి చెందాడు. మరణానికి మాత్రం అసలు కారణాలు ఏమిటా అనేది ఎవరూ గుర్తించలేకపోయారు. అతని భార్య సెయింట్ హెలెనా ద్వీపంలో మృత దేహన్ని తీసుకుని జోహన్నెస్ బర్గ్ లో అంత్యక్రియలు నిర్వహించడానికి బయలుదేరింది. అనంతరం ఎప్రిల్ 26, 2026 -న ఆ మహిళ సైతం అచ్చంగా తన భర్తకు వచ్చిన ఇబ్బందుల వంటి వాటితోనే మృతి చెందింది. అయితే సెయింట్ హెలినా ద్వీపంలో ఆ మహిళతో పాటు 12 వివిధ దేశాలకు చెందిన సుమారు 30 మంది యాత్రికులు సైతం దిగారు. ఆ తర్వాత 3,4 ఇలా మృతుల సంఖ్య పెరగ సాగింది, దాంతో ఆ క్రూయిజ్ ను డాక్ చేయడానికి ఏ దేశ ఓడ రేవు ఒప్పుకోక పోవడంతో ప్రస్తుతం ఆ క్రూయిజ్ ఒక ద్వీపం నుంచి మరో ద్వీపానికి తిరుగుతూనే ఉంది. అందులోని యాత్రికుల భవితవ్యం, ఆరోగ్యం ప్రశ్నార్థకమయ్యింది.

ఇలా గమ్యం లేకుండా హంటా వైరస్ బాధిత యాత్రికులున్న క్రూయిజ్ ద్వీపాల మధ్య తిరుగుతూ ఉండటం సరికాదని,మానవతా ధృక్పధంతో స్పెయిన్ లోని కెనరి ద్వీపంలో ఈ క్రూయిజ్ ను డాక్ చేయడాని మే 11, 2026న ఆ ప్రభుత్వం అనుమతినిచ్చింది.కాని అది కూడా కఠినమైన నిబంధనలతోనే. అక్కడ వారికి కావాల్సిన నిత్యావసర సరుకులు,వైద్య పరికరాలు మందులు సైతం అంద జేయటానికి నిర్ణయించారు. క్రూయిజ్ నుంచి దిగిన వారిని సైతం గుర్తిస్తున్నారు ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) నివేదిక ప్రకారం హంటా వైరస్ కరోనా లాగ ఏమీ వేగంగా వ్యాప్తి చెందదు.ఇప్పటి వరకైతే వైరస్ బాధితుల సంఖ్య కూడా ఎక్కువ లేదు కానీ అంతలా నిర్లక్ష్యం కూడా చయవద్దని హెచ్చరిస్తున్నారు

**రాజు జక్కుల**

**స్వతంత్ర్య పాత్రికేయుడు**

## తెలంగాణ విద్యుత్ సంస్థల నియామకాలు.. రిజర్వేషన్లపై బీసీ కమిషన్ దృష్టి




: తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థల నియమాకాలలో రిజర్వేషన్ల అమలుపై తెలంగాణ బీసీ కమిషన్ విచారణ జరుపుతోంది. దీనిలో భాగంగా సోమవారం కమిషన్ జెన్‌కో కార్యాలయాన్ని సందర్శించి విచారణ చేపట్టింది. ఓసీ కటాఫ్ మార్కుల కంటే ఎక్కువ మార్కులు వచ్చి రిజర్వేషన్ కేటగిరీలో నియమితులైన అభ్యర్థుల వివరాల గురించి కమిషన్ ఆరా తీసింది. కాగా, 2014 నుండి నేటి వరకు జరిగిన నియమాకాల్లో అవలంబిస్తున్న పద్ధతులు, బీసీలకు జరుగుతున్న అన్యాయాలను తెలంగాణ రాష్ట్ర విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బీసీ కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి సంబంధించిన వివరాలను కమిషన్‌కు సమర్పించవలసిందిగా సంబంధిత ఉన్నతాధికారులను బీసీ కమిషన్ కోరింది. సమావేశంలో చర్చించిన వివిధ అంశాలపై నివేదికను సమర్పించాలని సీఎండీని చైర్మన్ కోరారు.బీసీ ఉద్యోగులకు సంబంధించిన పలు ఇతర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఇప్పటికే బీసీ కమిషన్, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్, ట్రాన్స్‌కో సంస్థల కార్యాలయాలను సందర్శించి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ మాట్లాడుతూ సంస్థ యాజమాన్యం, ఉద్యోగులు సామరస్యపూర్వకంగా సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాల లక్ష్మి, కార్యదర్శి బీ. బాల మాయా దేవి, సంబంధిత ఉన్నతాధికారులు, తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె. కుమారస్వామి, వెంకన్న గౌడ్, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే మన ధ్యేయంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలి

**యువతకు పిలుపునిచ్చిన జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకాన్**

**ములుగు మే11(తెలంగాణ వాణి)**

ములుగు జిల్లాలోని యువత మత్తు మాదక ద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కల్పించడం కోసం, అదేవిధంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించేలా వారిని చైతన్యవంతులను చేయాలనే సంకల్పంతో ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించాలని సంకల్పించారు. ఈ సందర్భంగా ములుగు మండల కేంద్రంలో ములుగు డీఎస్పీ పర్యవేక్షణలో ములుగు సిఐ, ములుగు ఎస్సైలు ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమానికి ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ మాట్లాడుతూ తాను ములుగు జిల్లా ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న మొదట్లోనే ఇట్టి కార్యక్రమం నిర్వహించాలని అనుకున్నానని,కానీ మేడారం మహా జాతర సందర్భంగా నిర్వహించలేకపోయినట్లు తెలిపారు. జాతర తర్వాత జాతీయ హోమ్ మినిస్టర్ మార్చి 31-2026 వరకు నక్సల్ రహిత సమాజాన్ని సాధించే దిశగా డెడ్లైన్ విధించగా, అందుకు అనుగుణంగా దేశంలోనే తెలంగాణలో అత్యుత్తమ సరెండర్ పాలసీ అమలు చేస్తూ ములుగు జిల్లాలో పెద్ద ఎత్తున మావోయిస్టులను సరెండర్ చేయించి తద్వారా ములుగు జిల్లాను నక్సల్ రహిత జిల్లాగా మార్చినట్టు తెలియజేశారు. అట తర్వాత ములుగు జిల్లా యువత కోసం ఏదైనా మంచి కార్యక్రమం చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి గారి చేతిలో మీదుగా "గిరి దర్శక్" అనే కార్యక్రమం ప్రారంభిస్తూ ములుగు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని తెలియజేశారు. తదనంతరం ములుగు జిల్లా యువత కోసం స్పోర్ట్స్ మీట్ కండక్ట్




చేయాలని,జాబ్ మేళాను నిర్వహించాలని,నిరుద్యోగ యువత కోసం ట్రైనింగ్ ప్రోగ్రాములు నిర్వహించాలని ఆలోచన చేస్తున్నట్టు వెల్లడించారు. అందులో భాగంగానే ఈరోజు నుంచి జిల్లా వ్యాప్తంగా యువతకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ టోర్నమెంట్ మొదటగా మండల స్థాయిలో, ఆ తర్వాత సబ్ డివిజన్ స్థాయిలో, చివరిగా జిల్లా స్థాయిలో ఫైనల్స్ జాకారంలో నిర్వహిస్తామని తెలియజేశారు. జిల్లాస్థాయిలో జరిగే ఫైనల్ పోటీలకు గౌరవ మంత్రివర్యులు ధనసరి సీతక్కని ఆహ్వానించి వారి చేతుల మీదుగా ప్రైజులు అందజేస్తామని తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా చాతీతీఅజవ చాశ్రీఅజవ రోడ్డు భద్రత అవగాహన సదస్సులు కూడా నిర్వహించాలని తలపెట్టినట్టు తెలియజేశారు. ఇంట్లో నుండి బయటకు వెళ్ళిన వారు సురక్షితంగా క్షేమంగా ఇంటికి తిరిగి చేరాలనే ఈ చాతీతీఅజవ -చాశ్రీఅజవ కార్యక్రమం యొక్క ముఖ్య ఉదేశం అని వెల్లడించారు. మనం టూ వీలర్ తో బయటకు వెళ్తున్నాం అంటే తప్పనిసరిగా హెల్మెట్



ధరించాలని సూచించారు, చాలా మంది యువత త్వరగా వెళ్లాలని వేగంగా,అజాగ్రత్తగా బండ్లు నడుపుతున్నారని దాని వలన ప్రమాదాలు జరుగుతున్నట్టు వెల్లడించారు. కొంత మంది డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తున్నారని దాని వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలియజేశారు. అదే విధంగా ఫోర్ వీలర్ నడిపేటప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. అదేవిధంగా ప్రస్తుతం ములుగు జిల్లా నక్సలరహిత జిల్లాగా మారిందని ఇప్పుడు మన ముందున్న అతిపెద్ద సవాలు మత్తుమాదకద్రవ్యాలేనని, ములుగు జిల్లా యువత వాటి బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, దానికోసం యువత తో పాటు తల్లిదండ్రులు గ్రామ పెద్దలు కూడా బాధ్యత తీసుకోవాలని,వారి గ్రామాలను మాదకద్రవ్యాల రహిత గ్రామాలుగా మార్చేందుకు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఎవరైనా మత్తు మాదక ద్రవ్యాలను వాడిన, అదేవిధంగా రవాణా చేసిన పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## పీఎంశ్రీ పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ప్రారంభించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల,మే 11 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**

నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులకు ఒత్తిడి కలగకుండా, వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సమ్మర్ క్యాంపులను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం నుండి ఈ నెల 17వ తేదీ వరకు నిర్వహించనున్న విద్యా వారోత్సవాల సందర్భంగా సిరిసిల్ల పట్టణం గీతానగర్ లోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యా వ్యవస్థలో చేపట్టిన సంస్కరణలు క్షేత్ర స్థాయిలో వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా వారోత్సవాలు నిర్వహించడానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. సోమవారం జిల్లాలోని 9 పీఎంశ్రీ పాఠశాలతో పాటు, కేజీబీవీ రుద్రంగి లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.రోజువారీగా సోమవారం నుండి 17 వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు.మొదటి రోజు మౌలిక వసతుల పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, సమ్మర్ క్యాంపుల ప్రారంభం, రెండవ రోజు పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులకు రెమిడియల్ తరగతుల ప్రారంభం, ఇంటర్మీడియట్ విద్యార్థుల రెమిడియల్ తరగతుల ముగింపు, మూడవ రోజు పాఠశాల విద్యా కార్యక్రమాలపై సర్పంచ్‌లతో నియోజకవర్గ స్థాయిలో వర్క్‌షాప్ నిర్వహణ, నాలుగవ రోజు ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహణ, ఐదవ రోజు పుస్తక పఠనం ప్రాముఖ్యతపై జిల్లా,




మండల గ్రంథాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు, ఆరవ రోజు ఆర్ట్, క్రాఫ్ట్ ఒ కల్చరల్ డే నిర్వహణ, ఏడవ రోజు విద్యా విజయోత్సవ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమ్మర్ క్యాంపులో భాగంగా నాట్యం, సంగీతం, చేతి రాత, చిత్రలేఖనం, కర్రసాము ఆటలు నేర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి రోజు విద్యార్థులకు ఉదయం 8 నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని,ఏ పాఠశాల విద్యార్థులైనా ఇందులో పాల్గొనేందుకు అవకాశం ఉంటుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.విద్యా వారోత్సవాల ముగింపు రోజు విద్యా విజయోత్సవ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించి అత్యుత్తమైన మార్కులను పొందిన విద్యార్థులకు సన్మానం చేసి, నగదు బహుమతి ప్రోత్సాహకంగా ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు.సిరిసిల్ల గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు, సదుపాయాలు ఉన్నాయని, ఈ పాఠశాలలో ప్రవేశాల కోసం ప్రవేశ పరీక్షలు నిర్వహించే స్థాయిలో డిమాండ్ ఉందని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందిస్తున్నామని తెలిపేందుకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు.



నూతన ఆవిష్కరణలతో ముందుకు రావడానికి చురుకుగా ఉన్న విద్యార్థులను ఇస్రో కు పంపిస్తామని,ఇప్పటికే చెప్పడం జరిగిందని గుర్తుచేశారు. జీవితంలో విద్యార్థులు చదువుతో పాటు అన్నీ విషయాలపై అవగాహన పెంపొందించుకోవాలని, అందుకే ఈ సమ్మర్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు పుస్తక పఠనంతో పాటు నైపుణ్యాలను వెలికితీసేలా ఏదైనా ఒక హాబీ ఉండాలని, లక్ష్యాన్ని ఏర్పరచుకుని దానికి అనుగుణంగా కష్టపడి, జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాల్లో 589 మార్కులు సాధించి, అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని అంకాలపు సిరికి సన్మానం చేసి అభినందించారు. అనంతరం సమ్మర్ క్యాంపు విద్యార్థులకు కిట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్, మండల విద్యాధికారి రఘుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- **ధాన్యం కటింగ్ పేరుతో రైతులకు ఇబ్బందులు కలిగించవద్దు : చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**
- **కొనుగోళ్లు వేగవంతం చేస్తున్నాం కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ మే 11 (తెలంగాణ వాణి ప్రతినిది**

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా చూడాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం కరీంనగర్ ప్రజావాణిలో కలెక్టర్‌కు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీపీఎస్ విధానం కారణంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో జాప్యం ఏర్పడుతోందని తెలిపారు. కొనుగోళ్లలో ఆలస్యం, అనవసర కట్టింగ్‌లు లేకుండా రైతుల పక్షాన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని అధికారులకు సూచించారు మాది రైతు ఫ్రెండ్లీ ప్రభుత్వం.రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ నినాదం.రైతులకు అన్ని విధాలా అండగా ఉంటాము అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అదనపు తూకం పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా,రైస్ మిల్లర్లు ఎలాంటి ఆటంకాలు కల్పించ కుండా



చూడాలని అన్నారు.రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు స్టోరేజ్ కేంద్రాలకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు ట్రాక్టర్ల, లారీలకొరత లేకుండా చూడాలని, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని కోరారు. అకాల వర్షాల నేపథ్యంలో రైతులు నష్టపోకుండా జిల్లా యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యమి స్తుందని,అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వేల కోట్ల రూపాయలను రైతు సంక్షేమా నికి ఖర్చు చేస్తుందని తెలిపా రు.రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా ధాన్యం కొనుగో లు చేపట్టాలని కోరారు. అనవసర కటింగ్ పేరుతో రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అధికారుల సమన్వయంతో దాన్యం కొనుగోళ్ళను వేగవంతంగా చేపడుతు న్నామని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందు లు లేకుండా చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. అన్ని మండలాల్లో ఎంపీడీవో లు తాసిల్దారులు ఎప్పటిక ప్పుడు ధాన్యం కొనుగోలును పర్యవేక్షిస్తున్నారని,కొనుగో లు వేగవంతం చేస్తున్నారని పేర్కొన్నారు. అకాల వర్షం కురిస్తే ధాన్యం తడవకుండా వెంట వెంటనే మిల్లులకు స్టోరేజ్ కేంద్రాలకు తరలిస్తున్నామని పేర్కొన్నా రు.అదనపు తూకం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటు న్నామని,రైతులకు నష్టం జరగకుండా చూస్తామని తెలిపారు.లారీలు,ట్రాక్టర్ల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పు డు మిల్లులకు తరలిస్తున్నా మని జిల్లా కలెక్టర్ పేర్కొ న్నారు.

## సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి ఎంఈఓ

**టేక్మాల్ / మే 11 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**

తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్య వారోత్సవాలను పురస్కరించుకుని సోమవారం కుసంగి పీఎం శ్రీ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చెసిన ఉచిత సమ్మర్ క్యాంపును కుసంగి గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్, మండల విద్యాధికారి సుజాత,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నవదన,తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నదని,విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసి వారిలో ఉన్న తెలివితేటలను,నైపుణ్యతను పెంచడానికి ఈ యొక్క సమ్మర్ క్యాంప్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.సమ్మర్ క్యాంపులో అందరూ విద్యార్థులు చేరవచ్చని ఇండోర్ గేమ్స్ , ఔట్ డోర్ గేమ్స్ వంటి ఎన్నో రకాల గేమ్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రతి ఒక్క విద్యార్థికి ఉచితంగా అల్పాహారం,స్నాక్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు.పాఠశాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన గురించి ప్రత్యేకంగా చర్చించి ప్రణాళికలు తయారు చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ రమేష్,గ్రామ ఉప సర్పంచ్ సుబ్బారావు,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సావిత్రి,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు కుంట దుర్గయ్య,పత్తిగారి అనిల్ గౌడ్,కాదులూరి వెంకట్ గౌడ్, పీరని చంద్రకళ,గ్రామ పెద్దలు అంజయ్య,రామకృష్ణ రెడ్డి,అడివయ్య,పేరట్ల




మొగులయ్య,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# హోటల్ స్టైల్ మైసూర్ మసాలా దోశ..

దోశలంటే ఎవరికి ఇష్టం ఉండదు? అందులోనూ మైసూర్ మసాలా దోశ అంటే ఆ క్రేజ్ వేరు. పైన బంగారు రంగులో కరకరలాడే క్రిస్పీ పొర, లోపల వెన్నలాంటి మృదుత్వం, నాలికను తాకే ఆ ఘాటైన ఎర్ర కారం, మధ్యలో నోరూరించే బంగాళాదుంప మసాలా.. అబ్బో ఈ కాంబినేషన్ తలుచుకుంటేనే ఆకలి మొదలవుతుంది. సాధారణంగా ఇలాంటి పర్ఫెక్ట్ దోశ తినాలంటే మనం హోటల్ కి లేదా రెస్టారెంట్ కి వెళ్లాలని అనుకుంటాం. కానీ అసలైన మైసూర్ మసాలా దోశ రుచి రహస్యం తెలిస్తే, మీ వంటింట్లోనే హోటల్ కంటే అద్భుతమైన దోశను తయారు చేసుకోవచ్చు. హోటల్ కి మించిన రుచితో మైసూర్ మసాలా దోశ ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.మంచం మీద కూర్చొని తింటున్నారా? వాస్తు శాస్త్రం చెబుతున్న భయంకరమైన నిజాలు! కావలసిన పదార్థాలు దోశ బియ్యం లేదా సోనా మసూరి బియ్యం మినపప్పు (పొట్టు లేనిది) మెంతులు ఉప్పు బంగాళాదుంపలు ఉల్లిపాయలు పచ్చిమిర్చి ఆవాలు కరివేపాకు పసుపు నూనె. ఎండు మిరపకాయలు వెల్లుల్లి రెబ్బలు చింతపండు తయారీ విధానం -ముందుగా బియ్యం, మినపప్పు, మెంతులను శుభ్రంగా కడిగి 6 గంటల పాటు నానబెట్టాలి. తర్వాత మెత్తగా గ్రైండ్ చేసుకుని ఆ పిండిని సుమారు 8 నుండి 10 గంటల పాటు పులియబెట్టాలి. పిండి ఎంత బాగా పులిస్తే, దోశ అంత రుచిగా, రంధ్రాలతో వస్తుంది. దోశ పోసే ముందు తగినంత ఉప్పు కలపండి. డేటింగ్ యాప్స్ లో అమ్మాయిల మనసు గెలవాలా? వెంటనే మీ ప్రొఫైల్ ఇలా మార్చేయండి! తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి అందులో నూనె వేడి చేసి ఆవాలు, కరివేపాకు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, ఉల్లిపాయలు వేసి వేయించాలి. ఉల్లిపాయలు లేత గోధుమ రంగులోకి రాగానే పసుపు, ఉప్పు వేసి, ముందుగా ఉడికించి మెదిపి పెట్టుకున్న బంగాళాదుంప మిశ్రమాన్ని కలపాలి. దీన్ని రెండు నిమిషాలు ఉడికించి పక్కన పెట్టుకోండి. -మైసూర్ మసాలా దోశకు అసలైన రుచినిచ్చేది ఎర్ర చట్నీనే. ఇందుకోసం ఎండు మిరపకాయలు, వెల్లుల్లి రెబ్బలు, కొంచెం చింతపండు, ఉప్పు వేసి తగినన్ని నీళ్లతో గట్టిగా పేస్ట్ లా రుబ్బుకోవాలి. ఇది దోశ మీద రాయడానికి వీలుగా ఉండాలి. -స్టవ్ మీద పెనం పెట్టి పెనం బాగా వేడెక్కాక మంటను తగ్గించి పిండిని పల్చగా, గుండ్రంగా పరచాలి. దోశ కాస్త ఉడకడం మొదలయ్యాక తయారు చేసుకున్న స్పెషల్ ఎర్ర కారం ఒక చెంచా వేసి దోశ అంతటా ఎర్రగా కనిపించేలా రాయాలి. ఆ తర్వాత దోశపై దోశ చుట్టూ వెన్న వేయండి. వెన్న వాడితే రుచి రెట్టింపు అవుతుంది. పాతకాలపు పద్ధతిలో పచ్చి బొప్పాయి ఊరగాయ..వేడి వేడి అన్నంలోకి సూపర్ కాంబినేషన్ -దోశ బంగారు రంగులోకి మారి క్రిస్పీగా అయినప్పుడు మధ్యలో ఆలూ మసాలా పెట్టి మడవాలి. అంతే వేడి వేడి మైసూర్ మసాలా దోశ రెడీ. -దోశ హోటల్ లో లాగా మంచి ఎరుపు-బంగారు రంగులో రావాలంటే పిండి రుబ్బేటప్పుడు ఒక టేబుల్ స్పూన్ పంచదార లేదా కొంచెం బొంబాయి రవ్వ కలపండి. ఇది దోశను ఎక్స్ ట్రా క్రిస్పీగా మారుస్తుంది.

## నోరూరించే నిమ్మకాయ-ఎండుమిర్చి పచ్చడి..ఆకలి లేకపోయినా లాగించేస్తారు!



భారతీయ భోజనంలో ఎన్ని రకాల కూరలు, సలాడ్లు, సూప్ లు ఉన్నప్పటికీ.. చివరన కొద్దిగా పచ్చడి లేకపోతే ఆ భోజనం అసంపూర్ణంగానే అనిపిస్తుంది. వేడి వేడి అన్నంలో కాస్త నెయ్యి, ఒక స్పూన్ పచ్చడి వేసుకుని తింటే ఆ రుచే వేరు. సాధారణ వంటకాలకు కూడా అద్భుతమైన రుచిని అద్దే శక్తి పచ్చళ్లకు ఉంది. అలాంటి కోవకే చెందుతుంది ఈ నిమ్మకాయ-ఎండుమిర్చి చట్నీ. కేవలం పులుపు, కారం మాత్రమే కాకుండా.. తీపి కూడా కలగలిసి ఉండే ఈ చట్నీని ఒక్కసారి రుచి చూస్తే అస్సలు వదలరు. ఇది పల్లెటూరి శైలిలో చేసే ఒక ప్రత్యేకమైన వంటకం. పరాఠా నుంచి కిచిడీ వరకు, సమోసా నుంచి పెరుగన్నం వరకు.. దేనితో తిన్నా దీని కాంబినేషన్ అదిరిపోతుంది. నిమిషాల్లో తయారయ్యే ఈ హెల్దీ, టేస్టీ చట్నీ ఎలా చేయాలో ఇక్కడ చూడండి. అఝుస్త్రవ: టశీశీసఓ శ్రీఅటవఏఎశీబ్‌బఎవ మంచం మీద కూర్చొని తింటున్నారా? వాస్తు శాస్త్రం చెబుతున్న భయంకరమైన నిజాలు! కావలసిన పదార్థాలు నిమ్మకాయలు - 2 ఎండు మిరపకాయలు - 5 జీలకర్ర - 1 టేబుల్ స్పూన్ వెల్లుల్లి రెబ్బలు - 3 అల్లం - చిన్న ముక్క బెల్లం లేదా పంచదార - 1 టేబుల్ స్పూన్ నల్ల ఉప్పు- 1 టేబుల్ స్పూన్ సాధారణ ఉప్పు - రుచికి సరిపడా ఆవ నూనె - 2 టేబుల్ స్పూన్లు తయారీ విధానం -ముందుగా నిమ్మకాయలను శుభ్రంగా కడిగి తడి లేకుండా తుడుచుకోవాలి. వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. నిమ్మకాయలోని గింజలను పూర్తిగా తొలగించాలి. ఒక్క గింజ ఉన్నా చట్నీ చేదుగా మారిపోతుంది. డేటింగ్ యాప్స్ లో అమ్మాయిల మనసు గెలవాలా? వెంటనే మీ ప్రొఫైల్ ఇలా మార్చేయండి! -స్టవ్ వెలిగించి ఒక చిన్న పాన్‌ను వేడి చేయండి. అందులో జీలకర్ర, ఎండు మిరపకాయలను వేసి దోరగా వేయించుకొని పక్కన పెట్టుకోండి. -తర్వాత మిక్సీ గిన్నెలో కట్ చేసిన నిమ్మకాయ ముక్కలు, వేయించిన మిరపకాయలు, జీలకర్ర, వెల్లుల్లి, అల్లం, సాధారణ ఉప్పు, నల్ల ఉప్పు,ఒక స్పూన్ బెల్లం వేసి మెత్తగా రుబ్బుకోవాలి. ఒక చిన్న గిన్నెలో రెండు స్పూన్ల ఆవ నూనెను వేడి చేయండి. నూనె వేడెక్కాక స్టవ్ ఆపేసి అది పూర్తిగా చల్లారిన తర్వాత ఈ చట్నీలో కలపండి. దీంతో చట్నీ ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది మరియు రుచి రెట్టింపు అవుతుంది. పాతకాలపు పద్ధతిలో పచ్చి బొప్పాయి ఊరగాయ..వేడి వేడి అన్నంలోకి సూపర్ కాంబినేషన్ -ఆలు పరాఠా, గోబీ పరాఠా లేదా చపాతీతో నంచుకుని తింటే అద్భుతంగా ఉంటుంది. వేడి కిచిడీ, పప్పు అన్నం లేదా ముఖ్యంగా పెరుగన్నంలోకి ఈ చట్నీని నంజుకుంటే ఆ రుచిని మాటల్లో వర్ణించలేం. సాయంత్రం వేళ సమోసాలు, బజ్జీలు లేదా పకోడీలతో దీన్ని డిప్ గా కూడా వాడవచ్చు.

## ఎముకల బలహీనతకు చెక్ పెట్టే మఖానా హల్వా..



మన ఆరోగ్యానికి బోలెడంత మేలు చేసే ఆహారాల్లో మఖానా ఒకటి. బీహార్, యూపీ ప్రాంతాల్లోనే దీని సాగు ఎక్కువగా ఉంటుంది. మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా రోజూ మఖానా తింటారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా చెప్పారు. ఒకరకంగా చెప్పాలంటే ప్రధాని మోదీ మఖానా గురించి చెప్పిన తర్వాత చాలామంది దానిని తినడం ప్రారంభించారు. సాధారణంగా మనం మఖానాలను నెయ్యిలో వేయించుకుని స్నాక్ గా తింటాం లేదా ఖీర్ చేసుకుంటాం. కానీ ఎప్పుడైనా మఖానా హల్వా రుచి చూశారా? ఇది చాలా అరుదైన, అద్భుతమైన వంటకం. ముఖ్యంగా ఎముకల బలహీనత ఉన్నవారికి, పిల్లలకు, ఉపవాస సమయంలో తక్షణ శక్తిని కోరుకునే వారికి ఇది దివ్యౌషధం లాంటిది. ఇది నోట్లో పెట్టుకోగానే కరిగిపోయేంత మృదువుగా ఉంటూనే, అద్భుతమైన రుచిని అందిస్తుంది. కేవలం 15-20 నిమిషాల్లో మఖానా హల్వా ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి. కావలసిన పదార్థాలు మఖానా: 2 కప్పులు (50-60 గ్రాములు) చిక్కటి ఫుల్ క్రీమ్ పాలు: 2 కప్పులు చక్కెర: అర కప్పు నెయ్యి: 3-4 టేబుల్ స్పూన్లు ఏలకుల పొడి: అర టీస్పూన్ డ్రై ఫ్రూట్స్: 2 టేబుల్ స్పూన్లు (బాదం, జీడిపప్పు, పిస్తా తరుగు) కుంకుమపువ్వు: చిటికెడు తయారీ విధానం -ముందుగా స్టవ్ వెలిగించి, మందపాటి అడుగు ఉన్న పాన్ పెట్టుకోండి. అందులో 1 టీస్పూన్ నెయ్యి వేసి వేడెక్కాక మఖానాలను వేయండి. మీడియం మంట మీద మఖానాలు కరకరలాడేలా అయ్యే వరకు వేయించుకోవాలి. డేటింగ్ యాప్స్ లో అమ్మాయిల మనసు గెలవాలా? వెంటనే మీ ప్రొఫైల్ ఇలా మార్చేయండి!ౠశీషవతీవస దీఎ మీుశీఅర్ అఅ ఎఅయిఝుఝుఝు : రోజూ తిరుగుతూనే ఉంటా, ఇక్కడ మావోయిస్టులు అంటే భయమేస్తుంది- వేయించిన తర్వాత మఖానాలను ఒక ప్లేట్ లోకి తీసుకుని చల్లారనివ్వండి. -చల్లారిన మఖానాలను మిక్సీ జార్ లో వేసుకుని గ్రైండ్ చేయాలి. మఖానాలను మరీ మెత్తని పిండిలా కాకుండా, కొంచెం బరకగా ఉండేలా చేసుకోవాలి. దీనివల్ల హల్వా ఆకృతి చాలా బాగుంటుంది. -ఇప్పుడు స్టవ్ మీద పాన్ లో మరికొంత నెయ్యి వేసి తరిగిన బాదం, జీడిపప్పు, పిస్తాలను వేసి దోరగా, బంగారు రంగు వచ్చే వరకు వేయించుకుని పక్కన పెట్టుకోండి. పాతకాలపు పద్ధతిలో పచ్చి బొప్పాయి ఊరగాయ..వేడి వేడి అన్నంలోకి సూపర్ కాంబినేషన్ -మిగిలిన నెయ్యిలో సిద్ధం చేసుకున్న మఖానా పొడిని వేసి తక్కువ మంటపై 1-2 నిమిషాల పాటు వేయించాలి. ఇలా చేయడం వల్ల మఖానాలోని పచ్చి వాసన పోయి, కమ్మని నెయ్యి వాసన వస్తుంది. -ఇప్పుడు పాన్ లో పాలను నెమ్మదిగా పోస్తూ మరో చేత్తో మిశ్రమాన్ని కలుపుతూ ఉండాలి. మఖానా పొడి పాలను త్వరగా పీల్చుకుంటుంది కాబట్టి ఉండలు కట్టకుండా జాగ్రత్తగా కలుపుతూ ఉండాలి. -మిశ్రమం చిక్కబడి పాన్ నుండి వేరుపడుతున్నప్పుడు అందులో చక్కెర,ఏలకుల పొడి, నానబెట్టిన కుంకుమపువ్వు పాలను వేయండి. చక్కెర పూర్తిగా కరిగి, హల్వా దగ్గర పడే వరకు బాగా కలుపుతూ ఉండాలి. -చివరగా పాన్ లో నేతిలో వేయించి పెట్టుకున్న డ్రై ఫ్రూట్స్ వేసి బాగా కలపండి. హల్వా నుండి నెయ్యి బయటకు రావడం ప్రారంభించినప్పుడు స్టవ్ ఆఫ్ చేయండి. -అంతే ఎంతో రుచికరమైన, ఆరోగ్యకరమైన మఖానా హల్వా రెడీ.

## ఉల్లి,వెల్లుల్లి లేకుండానే అద్భుతమైన రుచి..



భారతీయ వంటగదిలో కొత్తిమీరకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఇది కేవలం వంటలకు సువాసనను లేదా అలంకరణను ఇచ్చే ఆకు మాత్రమే కాదు ఇందులో అద్భుతమైన ఔషధ గుణాలు దాగి ఉన్నాయి. సాధారణంగా మన ఇళ్లలో చట్నీలు చేసేటప్పుడు రుచి కోసం ఉల్లిపాయలు, వెల్లుల్లి వాడుతుంటాం. కానీ ఉల్లి, వెల్లుల్లి లేకుండా కొత్తిమీర చట్నీ తయారుచేసుకోవచ్చు. ఈ చట్నీతో ఇడ్లీ తింటుంటే ఎన్నైనా పోతూ ఉంటాయి. ఉల్లి, వెల్లుల్లి లేని ఈ చట్నీ తేలికగా జీర్ణమవుతుంది, కాబట్టి వృద్ధులు, చిన్నపిల్లలు కూడా నిశ్చింతగా తినవచ్చు.మంచం మీద కూర్చొని తింటున్నారా? వాస్తు శాస్త్రం చెబుతున్న భయంకరమైన నిజాలు! కావలసిన పదార్థాలు కొత్తిమీర: 2 పెద్ద కట్టలు పచ్చిమిర్చి: 6-8 మినప్పప్పు: 2 టేబుల్ స్పూన్లు శనగపప్పు: 1 టేబుల్ స్పూన్ జీలకర్ర: 1 టీ స్పూన్ చింతపండు: చిన్న నిమ్మకాయ సైజు బెల్లం: చిన్న ముక్క నూనె: 2 టేబుల్ స్పూన్లు ఉప్పు: రుచికి సరిపడా ఇంగువ: చిటికెడు నూనె: 1 టీ స్పూన్ ఆవాలు: అర టీ స్పూన్ జీలకర్ర: అర టీ స్పూన్ ఎండుమిర్చి: 1 కరివేపాకు: 1 రెమ్మ తయారీ విధానం -ముందుగా కొత్తిమీరను వేర్ల నుండి వేరు చేసి కాడలతో సహా తీసుకోవాలి. దీనిని నీటిలో రెండు, మూడు సార్లు శుభ్రంగా కడిగి, నీరు ఆరేలా పక్కన పెట్టుకోవాలి. పచ్చిమిర్చిని తొడిమలు తీసి పెట్టుకోండి. డేటింగ్ యాప్స్ లో అమ్మాయిల మనసు గెలవాలా? వెంటనే మీ ప్రొఫైల్ ఇలా మార్చేయండి! -స్టవ్ వెలిగించి ఒక బాండీ పెట్టి అందులో 1 టేబుల్ స్పూన్ నూనె వేయండి. నూనె వేడెక్కాక మినప్పప్పు, శనగపప్పు వేసి దోరగా వేయించాలి. పప్పులు బంగారు రంగులోకి మారుతున్నప్పుడు జీలకర్ర వేసి, ఆ వెంటనే పచ్చిమిర్చి ముక్కలు వేసి వేయించాలి. పచ్చిమిర్చి తెల్లగా మారాక, వీటిని ఒక ప్లేట్ లోకి తీసుకుని చల్లారనివ్వాలి. -అదే బాండీలో మరో స్పూన్ నూనె వేసి శుభ్రం చేసుకున్న కొత్తిమీరను వేయాలి. దీనితో పాటే చింతపండును కూడా వేయండి. కొత్తిమీరను మరీ ఎక్కువగా వేయించకూడదు. పచ్చి వాసన పోయి, ఆకులు కాస్త మెత్తబడే వరకు సుమారు 2-3 నిమిషాలు వేయించి స్టవ్ ఆపేయండి. దీనిని కూడా పూర్తిగా చల్లారనివ్వాలి. -ఒక మిక్సీ జార్ తీసుకుని, ముందుగా వేయించి పెట్టుకున్న పప్పులు, పచ్చిమిర్చి మిశ్రమాన్ని వేయాలి. దీనిని బరకగా గ్రైండ్ చేయాలి. ఇప్పుడు అందులో వేయించిన కొత్తిమీర, చింతపండు, రుచికి సరిపడా ఉప్పు, చిన్న బెల్లం ముక్క వేయాలి. అవసరమైతే కొద్దిగా నీరు 2-3 స్పూన్లు పోసి మెత్తగా పేస్ట్ లా గ్రైండ్ చేసుకోవాలి. పాతకాలపు పద్ధతిలో పచ్చి బొప్పాయి ఊరగాయ..వేడి వేడి అన్నంలోకి సూపర్ కాంబినేషన్ -చివరగా స్టవ్ పై చిన్న కడాయి పెట్టి 1 టీ స్పూన్ నూనె వేయండి. నూనె వేడయ్యాక ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి, కరివేపాకు వేసి వేయించండి. చివరగా చిటికెడు ఇంగువ వేసి స్టవ్ ఆపేయండి. ఈ పోపును గ్రైండ్ చేసుకున్న చట్నీలో కలిపేయండి. అంతే ఎంతో రుచికరమైన, ఘుమఘుమలాడే కొత్తిమీర చట్నీ రెడీ.

## చపాతీ,బటర్ నాన్‌లోకి ది బెస్ట్ కాంబినేషన్..



ఎప్పుడూ ఒకే రకమైన ఎగ్ కర్రీ, ఎగ్ బుర్జీ లేదా ఆమ్లెట్ తిని మీకు బోర్ కొట్టిందా? మీ ఇంటి సభ్యులు మళ్ళీ కోడిగుడ్డు కూరేనా? అని అడుగుతున్నారా? సాధారణంగా మనం పంజాబీ దాబాలో లేదా పెద్ద రెస్టారెంట్లలో తినే ఎగ్ మసాలా కర్రీకి ఒక ప్రత్యేకమైన రుచి ఉంటుంది. ఆ రుచిని ఇప్పుడు మీరు మీ వంటింట్లోనే చాలా సులభంగా ఆస్వాదించవచ్చు. చపాతీ, రోటీ, నాన్, పూరీ, దోస లేదా వేడి వేడి అన్నంలోకి ఈ పంజాబీ ఎగ్ మసాలా అద్భుతమైన కాంబినేషన్. పంజాబీ స్టైల్ ఎగ్ మసాలా కర్రీ ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి. అఝుస్త్రవ: నష్ఝుఝు ర్ఎశ్రీవఏఎశీబ్‌బఎవ మంచం మీద కూర్చొని తింటున్నారా? వాస్తు శాస్త్రం చెబుతున్న భయంకరమైన నిజాలు! కావలసిన పదార్థాలు ఉడికించిన గుడ్లు - 4 నూనె - సరిపడా లవంగాలు - 4 బిర్యానీ ఆకు (బే లీఫ్) - 1 యాలకులు - 2 ఉల్లిపాయలు - 2 పచ్చిమిర్చి - 1 అల్లం వెల్లుల్లి పేస్ట్ - 1 టీస్పూన్ టమోటాలు - 2 పసుపు - అర టీస్పూన్ కారం - 1 టీస్పూన్ ధనియాల పొడి - 1 టీస్పూన్ గరం మసాలా పొడి - పావు టీస్పూన్ నీళ్లు - గ్రేవీకి సరిపడా కొత్తిమీర - గార్నిష్ కోసం కొద్దిగా తయారీ విధానం -ముందుగా కోడిగుడ్లను నీటిలో వేసి బాగా ఉడికించండి. ఉడికిన తర్వాత వాటి పొట్టు తీసి, ఒక్కో గుడ్డును నిలువుగా రెండు భాగాలుగా కట్ చేసి పక్కన పెట్టుకోండి. డేటింగ్ యాప్స్ లో అమ్మాయిల మనసు గెలవాలా? వెంటనే మీ ప్రొఫైల్ ఇలా మార్చేయండి! ఇప్పుడు స్టవ్ వెలిగించి, ఒక బాండీలో సరిపడా నూనె వేడి చేయండి. నూనె వేడెక్కాక అందులో లవంగాలు, యాలకులు, బిర్యానీ ఆకు వేసి ఒక 30 సెకన్ల పాటు వేయించండి. మసాలా దినుసుల నుండి మంచి సువాసన వస్తుంది. -ఇప్పుడు బాండీలో సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి వేసి వేయించండి. ఉల్లిపాయలు పారదర్శకంగా మారే వరకు వేయించాలి. ఆ తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ , తురిమిన ఉల్లిపాయ వేసి కలపాలి. -ఉల్లిపాయలోని పచ్చి వాసన పోయి, బంగారం రంగు వచ్చే వరకు సుమారు 3 నిమిషాల పాటు బాగా వేయించాలి. ఉల్లిపాయ పేస్ట్ బాగా వేగిన తర్వాత, టమోటా తురుము వేసి కలపాలి. ఇందులోనే పసుపు, కారం, ధనియాల పొడి, గరం మసాలా, రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపాలి. పాతకాలపు పద్ధతిలో పచ్చి బొప్పాయి ఊరగాయ..వేడి వేడి అన్నంలోకి సూపర్ కాంబినేషన్ -ఈ మిశ్రమాన్ని నూనె పైకి తేలేంత వరకు సన్నని మంటపై వేయించాలి. -మసాలా పచ్చి వాసన పోయిన తర్వాత అందులో సుమారు అర కప్పు నీళ్లు పోసి కలపాలి. గ్రేవీ చిక్కబడే వరకు మూత పెట్టి ఉడికించాలి. -గ్రేవీ దగ్గర పడి, చిక్కగా మారుతున్నప్పుడు మనం ముందుగా కట్ చేసి పెట్టుకున్న ఉడికించిన గుడ్లను మెల్లగా గ్రేవీలో వేయాలి. గుడ్లకు మసాలా బాగా పట్టేలా నెమ్మదిగా కలపాలి. చివరగా సన్నగా తరిగిన తాజా కొత్తిమీర చల్లి స్టవ్ ఆఫ్ చేయాలి. 0అంతే గుమగుమలాడే వేడి వేడి పంజాబీ స్టైల్ ఎగ్ మసాలా రెడీ. దీనిని సర్వింగ్ బౌల్ లోకి తీసుకుని చపాతీతో గానీ, బటర్ నాన్ తో గానీ వడ్డిస్తే ప్లేట్ ఖాళీ అవ్వాల్సిందే.



# ప్రభాస్ స్పిరిట్ కొత్త షెడ్యూల్ రేపే షురూ కానుందా..?

గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ అభిమానులను ఎంటర్‌టైన్ చేసేందుకు బ్యాక్ టు బ్యాక్ సినిమాలను ట్రాక్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ స్పిరిట్ యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా డైరెక్ట్ చేస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీకి సంబంధించి ఏదో ఒక వార్త నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. తాజా రిపోర్ట్స్ ప్రకారం స్పిరిట్ కొత్త షెడ్యూల్ రేపు షురూ కానుందట. ప్రభాస్, వివేక్ ఒబెరాయ్ మధ్య వచ్చే హై ఆక్టేన్ ఫైట్ సీక్వెన్స్‌ను ఈ షెడ్యూల్‌లో షూట్ చేయనున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు సుమారు 2 నెలలపాటు సుదీర్ఘంగా ఈ షెడ్యూల్ కొనసాగనుందట. ఇందులో ప్రభాస్ తొలిసారి పోలీసాఫీసర్‌గా నటిస్తుండటంతో అభిమానుల్లో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. హై ఓల్టేజీ కాప్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈ మూవీలో యానిమల్ ఫేం తృప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తోంది. సందీప్ రెడ్డి వంగా హోం బ్యానర్ భద్రకాళి పిక్చర్స్, టీ సిరీస్‌తో కలిసి సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి హర్షవర్ధన్ రాణే సంగీతం అందిస్తున్నాడు. స్పిరిట్‌లో బాలీవుడ్ యాక్టర్ వివేక్ ఒబెరాయ్ విలన్‌గా నటిస్తున్నాడు. ఇక పాపులర్ సౌత్ కొరియన్ యాక్టర్ (డాన్ లీ) మడాంగ్‌సియోక్ విలన్‌గా నటిస్తున్నాడని వార్తలు రాగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వస్తే క్లారిటీ వచ్చే అవకాశముంది.

# హీరోయిన్ల పారితోషికం తగ్గించడంపైనే ఫోకస్..

## హాట్ టాపిక్‌గా కృతిసనన్ కామెంట్స్



తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేని భామ కృతిసనన్. తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినా టాలీవుడ్‌లో ఈ భామకున్న ఫ్యాన్ బేస్ ఎక్కువే అని చెప్పాలి. చాలా కాలంగా హిందీ సినిమాలకే పరిమితమైన ఈ ముద్దుగుమ్మ కాస్ట్ కటింగ్ కారణంగా హీరోయిన్లు ఎలా ప్రభావితం అవుతున్నారో చెప్పుకొచ్చింది కృతిసనన్. బడ్జెట్ నియంత్రణలో భాగంగా నిర్మాతలు మొదట హీరోయిన్ల పారితోషికం తగ్గించడంపైనే ఫోకస్ పెడుతున్నారని తాజాగా ఓ చర్చ నెట్టింట కొనసా గుతుంది. ఈ విషయమై కృతిసనన్ మాట్లాడుతూ.. మధ్య శ్రేణి (మిడ్ రేంజ్ హీరోయిన్లు) రెమ్యున రేషన్లను నిర్మాతలు పున: పరిశీలిస్తున్నారంది. అయితే ఇండస్ట్రీలో స్టార్ హీరోలకు ఇచ్చే భారీ రెమ్యునరేషన్లపై ఇప్పటికీ అతి తక్కువ స్థాయిలో చర్చ నడుస్తుందని చెప్పింది. కాస్ట్ కటింగ్ ఎఫెక్ట్ ప్రధానంగా హీరోయిన్లు, క్యారెక్టర్ ఆర్టిస్టులపైనే పడుతుందని అభిప్రాయపడ్డింది. అదే సమయంలో కేవలం టాప్ హీరోల రెమ్యునరేషన్లు తగ్గించుకుంటేనే మార్పు మొదలవుతుందని ఓ వర్గానికి చెందిన దర్శకనిర్మాతలు నమ్ముతున్నారని చెప్పుకొచ్చింది. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇదిలా ఉంటే బ్యాక్ టు బ్యాక్ బాక్సాఫీస్ ఫెయిల్యూర్స్ కారణంగా, థియాట్రికల్ రెవెన్యూ పడిపోవడం కారణంగా నిర్మాతలు ప్రొడక్షన్ ఖర్చులను తగ్గించుకోవాలని చూస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్.



# వ్యాఖ్యాతగా మారిన శిల్పా శెట్టి..

బాలీవుడ్ నటి శిల్పా శెట్టి కుంద్రా వ్యాఖ్యాతగా 'మా హై నా' అనే సరికొత్త హిందీ కామెడీ కుకింగ్ షో త్వరలో ప్రారంభం కాబోతుంది. ఈ మేరకు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ5 ఆదివారం అధికారిక ప్రకటనను విడుదల చేసింది. మొత్తం పది ఎపిసోడ్ల పాటు సాగే ఈ సిరీస్‌లో ఆరుగురు సినీ సెలబ్రిటీలు తమ తల్లులతో కలిసి పాల్గొనబోతున్నారు. లిల్ ఫ్రోడో ప్రొడక్షన్స్ హౌస్ నిర్మిస్తున్న ఈ షోలో నేటి తరం యువత జీవనశైలికి మరియు తల్లుల సాంప్రదాయ ఆలోచనలకు మధ్య ఉన్న అనుబంధాన్ని వంటగది వేదికగా ఆసక్తికరంగా చూపించనున్నారు.

ఈ కార్యక్రమంలో సునీతా అహుజా-టీనా అహుజా, ఊర్వశి ధోలాకియా-క్షితిజ్ ధోలాకియా, తాన్య మిట్టల్-సునీతా మిట్టల్, గుల్లు-మునేష్ తన్వర్, షాహిదా అన్సారీ-అఫ్ఘాన్, మరియు భాగ్యశ్రీ శర్మ-రింజు శర్మలు జంటలుగా సందడి చేయబోతున్నట్లు తెలుస్తుంది. వంటలు చేస్తూనే ఒకరికొకరు ఎదురయ్యే భావోద్వేగాలు, చిన్నపాటి గొడవలు మరియు జ్ఞాపకాలను ఈ షో కళ్లకు కట్టనుంది. యువతకు మరియు వారి తల్లులకు మధ్య ఉండే ప్రత్యేక బంధాన్ని సరికొత్త కోణంలో చూపించడమే ఈ షో ఉద్దేశమని జీ5 హిందీ బిజినెస్ హెడ్ కావేరి దాస్ తెలిపారు. శిల్పా శెట్టి తనదైన శైలిలో ఈ షోకు మరింత వినోదాన్ని జోడించనున్నారని నిర్మాతలు నీతి మరియు ప్రీతి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వినోదాత్మక కార్యక్రమం త్వరలోనే జీ5లో ప్రసారం కానుంది.

# 'మనీ హైస్ట్' ఫ్రాంచైజీ నుంచి మరో క్రేజీ సిరీస్.. అనౌన్స్‌మెంట్ టీజర్ విడుదల!



ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన స్పెయిన్ సిరీస్ 'మనీ హైస్ట్' (లా కాసా డి పాపెల్) అభిమానులకు నెట్‌ఫ్లిక్స్ తీపి కబురు అందించింది. 2021లో ఐదు సీజన్లతో ఈ ఒరిజినల్ సిరీస్ ముగిసినప్పటికీ, ఈ ఫ్రాంచైజీని మరింత విస్తరించనున్నట్లు నెట్‌ఫ్లిక్స్ ఆదివారం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా సిరీస్‌కి సంబంధించిన కొత్త టీజర్‌ను విడుదల చేసింది. మనీ హైస్ట్ ప్రపంచం కొనసాగబోతుంది అనే పేరుతో విడుదలైన కొత్త టీజర్ మరింత రసవత్తరంగా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ సిరీస్‌కు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడించబోతున్నట్లు తెలిపింది.



# చిరంజీవి ఆ దర్శకుడిని ఎందుకు కలిసినట్టు?

2017లో రీఎంట్రీ ఇచ్చిన తర్వాత చిరంజీవి నుంచి ఇప్పటివరకు 7 సినిమాలు చేస్తే అందులో మూడు రీమేక్‌లే. కానీ చిరుపై రీమేక్ హీరో ముద్ర చాలా గట్టిగా పడిపోయింది. ఈ ఏడాది సంక్రాంతికి వచ్చిన 'మన శంకరవరప్రసాద్'కి బదులు ఓ రీమేక్ చేస్తారనే రూమర్స్ వచ్చాయి గానీ దాన్ని పక్కనబెట్టేశారు. ప్రస్తుతానికైతే ఎలాంటి రీమేక్స్ చేయట్లేదు. కానీ మలయాళ దర్శకుడు తరుణ్ మూర్తి.. చిరంజీవి ఇంటికొచ్చి కలవడంతో మళ్లీ రీమేక్ సందేహాలు వచ్చాయి. 'తుడురమ్' సినిమాతో హిట్ కొట్టిన మలయాళ దర్శకుడు తరుణ్ మూర్తి.. హైదరాబాద్ వచ్చి చిరుని కలిశాడు. అయితే ఎక్కడ రీమేక్ రూమర్స్ వస్తాయోనని ముందుగానే క్లారిటీ ఇచ్చేశాడు. 'తుడురమ్' రీమేక్ కోసం తాము కలవలేదని చెప్పాడు. ఆ ఫొటోలని సోషల్ మీడియాలో పంచుకున్నాడు. 'ఈ భేటీకి 'తుడురమ్' రీమేక్‌కి ఎలాంటి సంబంధం లేదు. చిరంజీవి టీమ్ నుంచి స్వయంగా కాల్ వచ్చింది. చిరంజీవి సర్ మిమ్మల్ని వ్యక్తిగతంగా కలవాలనుకుంటున్నారు అని చెప్పడంతో విమానం ఎక్కేసి ఆయన ఇంటికి వచ్చేశా. ఆయనతో సినిమా, నా వ్యక్తిగత జీవితం తదితర విషయాల గురించి చాలాసేపు మాట్లాడుకున్నాం. నేను తీసిన ప్రతి సినిమాని ఎంతో శ్రద్ధగా చూసి, అందులోని ప్రతి సీన్ గురించి వివరించి చెబుతుంటే నాకే ఆశ్చర్యమేసింది. ఎంతటి సూపర్‌స్టార్ అయినా సరే సినిమాలని ఇప్పటికీ చిన్నపిల్లల్లా ఆసక్తితో చూస్తూ అదే ఉత్సాహంతో చర్చించడం చిరంజీవిగారి ప్రత్యేకత' అని తరుణ్ మూర్తి రాసుకొచ్చాడు. ఇది తన జీవితంలోనే అత్యంత మధురమైన, ఉత్సాహభరితమైన సందర్భాల్లో ఒకటని దర్శకుడు తరుణ్ చెప్పుకొచ్చాడు. అయితే చిరంజీవిని ఈ మలయాళ డైరెక్టర్ కలవడం గురించి సోషల్ మీడియాలో అప్పుడే డిస్కషన్స్ మొదలుపెట్టేశారు. త్వరలోనే కొత్త ప్రాజెక్ట్ గురించి అనౌన్స్‌మెంట్ ఉండొచ్చని అనుకుంటున్నారు. ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న చిరంజీవి.. తర్వాత శ్రీకాంత్ ఓదెలతో కలిసి పనిచేస్తున్నారు. ఆ తర్వాత ఎవరితో చేస్తారనేది ప్రస్తుతానికైతే ఫిక్స్ కాలేదు. బహుశా ఆ ఛాన్స్.. మలయాళ డైరెక్టర్ తరుణ్ మూర్తి అందుకుంటాడేమో చూడాలి?

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar
MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com